


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# పీ-4కు ప్రత్యేక వ్యవస్థ






- కార్యక్రమం విస్తృతమయ్యేలా క్షేత్రస్థాయి వరకూ సొసైటీలు
- ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా ‘స్టేట్ లెవెల్ సొసైటీ’
- కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు ‘మార్గదర్శి’లను గుర్తించాలి
- పీ-4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

2

## మహా సూర్య వందనం అభినందనీయం



అమరావతి (చైతన్య రథం): భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ‘మహా సూర్య వందనం’ నిర్వహించడాన్ని గొప్ప విషయంగా అభివర్ణిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు ‘ఎక్స్’ వేదికపై పోస్టు పెడుతూ.. ‘అరకు వేదికగా 21,850మంది ఒకచోట చేరి... ‘మహా సూర్య వందనం’ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం. 108 నిమిషాలలో 108 సూర్య నమస్కారాలు చేసి రికార్డు సృష్టించిన మన గిరిజన విద్యార్థులకు, కార్యక్రమాన్ని స్ఫూర్తివంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు’ అని పేర్కొన్నారు.

ప్రజా రాజధాని అమరావతిలో

## సీఎం ఇంటికి శంకుస్థాపన

నేడు సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ

వెలగపూడి సచివాలయం వెనక ఈ-9 రహదారి పక్కనే నిర్మాణం

2

అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం నిర్ణయం

## ఫిర్యాదుల పరిష్కారాల్లో వేగం పెంచాలి

2

వినతుల స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయండి

గ్రీవెన్స్‌లపై సీఎం చంద్రబాబు సమీక్ష

రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు

## మంగళగిరికి మహర్దశ

- మారనున్న రూపురేఖలు
- కార్యరూపం దాలుస్తున్న మంత్రి లోకేష్ హామీలు
- ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి మంత్రి కృషి
- దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని ఉద్ఘాటన
- నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా మంగళగిరి ఎస్‌ఎల్‌ఎన్ పార్క్ ప్రారంభం

3

## 15 నుంచి ఇంటింటికీ మన మిత్ర

- సచివాలయ సిబ్బందితో ప్రజలకు అవగాహన
- జిల్లా కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు
- కరపత్రాలు, వీడియో సందేశాలను సిద్ధం చేసిన ప్రభుత్వం
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మొబైల్‌లో మనమిత్ర నంబరు ఉండేలా చూడాలి
- ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ఉపయోగించుకోవటమే ప్రభుత్వలక్ష్యం
- ప్రస్తుతం అందుబాటులో 250కి పైగా సేవలు
- రాబోయే రోజుల్లో వెయ్యికిపైగా సేవలు

6

## విద్యాశాఖలో సంస్కరణలు జూన్‌కి పూర్తి

- వచ్చే నాలుగేళ్లు పూర్తిగా విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి
- ఆగస్టులో విద్యామంత్రుల కాంక్లేవ్‌కు విస్తృత ఏర్పాట్లు
- మే నెలాఖరుకు పూర్తిస్థాయి వివరాలతో డ్యాష్ బోర్డు సిద్ధం చేయండి
- న్యాయపరమైన చిక్కులు లేకుండా మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యాశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

3





## ఘనంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు

- ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకురావాలి
- ప్రపంచంలోనే టాప్-100లో నిలిచేలా లక్ష్యం పెట్టుకోవాలి
- వీసీకి మంత్రి లోకేష్ దిశానిర్దేశం
- శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంత్రి సమీక్ష

3

భద్రతపై దృష్టిపెట్టండి

## సీఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు

- 11న ఆగిరిపల్లిలో పూలే జయంత్యుత్సవాలు
- ఎంపిక ప్రదేశాలను పరిశీలించిన మంత్రి కొలుసు

4

## వీధి రౌడీలా మాట్లాడుతున్న జగన్

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం 4

## బట్టలూడదీస్తానంటూ పోలీసులకు బెదిరింపులా?

- జగన్ తీరుపై మండిపడ్డ పరిటాల సునీత 5

# పీ-4కు ప్రత్యేక వ్యవస్థ

- కార్యక్రమం విస్తృతమయ్యేలా క్షేత్రస్థాయి వరకూ సొసైటీలు
- ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'
- కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి
- పీ-4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరో పావర్టీ– పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి.

జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డుస్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

ప్రతి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రులు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుందివంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ-4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### 5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం

ఆగస్ట్ 15కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ-4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతోపాటు, నిధులు సమకూర్చేలా పీ-4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్‌లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ-4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్‌నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తిచేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ-4 కార్యక్రమం ద్వారా ఏడాదికాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

---

## ప్రజా రాజధాని అమరావతిలో
# సీఎం ఇంటికి శంకుస్థాపన

- బుధవారం ఉదయం సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ
- వెలగపూడి సచివాలయం వెనక ఈ-9 రహదారి పక్కనే నిర్మాణం
- అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం నిర్ణయం

అమరావతి (చైతన్య రథం): ప్రజా రాజధాని అమరావతి రూపకర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... రాజధాని ప్రాంతంలో సొంతింటి నిర్మాణానికి పూనుకున్నారు. విభజన తరువాత అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించిన చంద్రబాబు... ఇదే ప్రాంతంలో నివాసం ఉండి పాలన సాగించారు. రాజధాని నిర్మాణం ప్రథమ ప్రాధాన్యంగా భావించిన చంద్రబాబు... 2019 వరకు భూసేకరణ, డిజైన్లు, నిర్మాణాలపైనే దృష్టిపెట్టారు. ఈ పనుల్లోపడిన చంద్రబాబు నాడు సొంతింటి గురించి ఎక్కువగా దృష్టిపెట్టలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తొలి రోజు నుంచే అమరావతిపై దృష్టి సారించారు. రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితినుంచి దేశంలోనే గొప్ప రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే పని మొదలుపెట్టారు. దీనిలో భాగంగా అమరావతిలో నిలిచిపోయిన పనులను మళ్లీ పట్టాలు ఎక్కించారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి... నిర్మాణాలు ప్రారంభించారు. దేశ, విదేశీ సంస్థలను అమరావతికి రప్పించి... ఆంధ్రులు గర్వపడేలా రాజధానిని తీర్చిదిద్దుతున్నారు.


### అమరావతికి సరికొత్త శోభ

అమరావతి పనులు గాడిన పడడం, మళ్లీ బ్రాండ్ పునరుద్ధరణతో చంద్రబాబు తన సొంతి ఇంటి వ్యవహారంపైనా దృష్టిపెట్టారు. దీని కోసం వెలగపూడి సచివాలయం సచివాలయం వెనక ఈ-9 రహదారి పక్కనే భూమి కొనుగోలు చేశారు. ఆ స్థలంలో ఇంటి నిర్మాణానికి బుధవారం ఉదయం సీఎం తన కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేయనున్నారు. స్వయంగా సీఎం కూడా ఇదే ప్రాంతంలో సొంతింటి నిర్మాణం చేపట్టడంతో... ఈ ప్రాంత ప్రజలతో పాటు అందరిలో ఒక నమ్మకం, భవిష్యత్‌పై భరోసా కలగనుంది. రాజధాని ఎంపిక నాటినుంచి తరువాత జరిగిన ప్రతి పరిణామంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. అమరావతిపై అనేక కుట్రలు జరిగిన సమయంలో... రాజధాని రైతులకు, ప్రజలకు చంద్రబాబు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు స్వయంగా ఇదే ప్రాంతంలో సొంతిల్లు నిర్మించుకోవడంతో రాజధాని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి కేంద్ర నిధులు, రాజధాని ప్రాంతంలో ప్రముఖ సంస్థల ఏర్పాటు, టెండర్లు పూర్తి చేసుకుని జోరందుకున్న నిర్మాణ పనులతో... ఈప్రాంతం అంతటా ఇప్పుడు ఒక సానుకూల వాతావరణం నెలకొంది. నేడు చంద్రబాబు నివాస పనులతో అమరావతి కొత్త శోభ సంతరించుకుంటోంది.

---

## ఫిర్యాదుల పరిష్కారాల్లో
# వేగం పెంచాలి

- వినతుల స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయండి
- గ్రీవెన్స్‌లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు



అమరావతి (చైతన్య రథం): ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుకు గ్రీవెన్స్ స్థితిని తెలిపేలా సమాచారం అందించాలని... ఇందుకు ఏఐవంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారుకు... ఎందుకు పరిష్కరించలేక పోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదేపనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే... అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారుతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### 3 శాఖల్లోనే 90 శాతం ఫిర్యాదులు

రెవెన్యూ, పోలీస్, మున్సిపల్... కేవలం ఈ 3 శాఖలనుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూసంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూయజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్లు సవరణ, రీసర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువగా ఉన్నాయి. అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూసంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులువంటి వాటిపై ఫిర్యాదులు అధికంగా ఉన్నాయని అధికార్లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదించారు.

# విద్యాశాఖలో సంస్కరణలు జూన్‌కి పూర్తి

- వచ్చే నాలుగేళ్లు పూర్తిగా విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి
- ఆగస్టులో విద్యామంత్రుల కాంక్లేవ్‌కు విస్తృత ఏర్పాట్లు
- మే నెలాఖరుకు పూర్తిస్థాయి వివరాలతో డ్యాష్ బోర్డు సిద్ధం చేయండి
- న్యాయపరమైన చిక్కులు లేకుండా మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యాశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో మంగళవారం లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్లు విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ ప్రసార మాధ్యమాలతోపాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్‌లో కూడా ఫలితాలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు లీప్ యాప్‌ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడదని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కేజీబీవీల్లో టీచర్ల బదిలీలు పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అంగీకారం తెలిపారు.

### జీఓ 117కు ప్రత్యామ్నాయం సిద్ధం చేయాలి

అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ,ట్రైనింగ్ అకాడమీ, ఆర్కైవ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనిఅన్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్‌ను తొలుత 9వ తరగతి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జీఓ నెం.117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధంచేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సినచర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారదర్శక చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఎండీ దీవెన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు



- ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకురావాలి
- ప్రపంచంలోనే టాప్-100లో నిలిచేలా లక్ష్యంగా పెట్టుకోవాలి
- వీసీకి మంత్రి లోకేష్ దిశానిర్దేశం
- శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంత్రి సమీక్ష

అమరావతి (చైతన్యరథం): ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్సలర్ జీపీ రాజశేఖర్‌తో ఉండవల్లి లోని నివాసంలో మంత్రి లోకేష్ మంగళవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ నెల 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్‌ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరికి మహర్దశ


- మారనున్న రూపురేఖలు
- కార్యరూపం దాలుస్తున్న మంత్రి లోకేష్ హామీలు
- ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి మంత్రి కృషి
- దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని ఉద్ఘాటన
- నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా మంగళగిరి ఎస్ఎల్ఎన్ పార్క్ ప్రారంభం

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరికి మహర్దశ పట్టనుంది. ప్రజలు తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే .. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని ఎక్కువ నిధులు తీసుకువస్తానని ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ చెప్పిన మాటలు కార్యరూపం దాలుస్తున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంత ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో వందకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న 3వేల మంది నిరుపేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమేనన్న మంత్రి నారా లోకేష్.. దేశంలోనే అన్ని రంగాల్లో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. పార్క్‌లు, చెరువులు అభివృద్ధి చేయడంతో పాటు కల్యాణ మండపాల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్, భూగర్భ కరెంట్, భూగర్భ గ్యాస్ అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల అయిన వంద పడకల ఆసుపత్రికి ఈ నెల 13న శంకుస్థాపన చేసి ఏడాదిలో పూర్తిచేయనున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

### నేడు ఎస్ఎల్ఎన్ పార్క్ ప్రారంభం

ఈ నేపథ్యంలో మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్క్ (ఎస్ఎల్ఎన్ పార్క్)ను బుధవారం సాయంత్రం 5 గంటలకు మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్‌ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. దీంతో పాటు మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్క్‌లు, పలు చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నారు. మంగళగిరిలోని టిడ్కో పార్క్‌ను రూ.9 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెలలోనే పనులు ప్రారంభం కానున్నాయి. నులకపేట, చినకాకానిలో లేక్ పార్క్‌లను అభివృద్ధి చేయనున్నారు. మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను క్రమపద్ధతిలో నెరవేరుస్తున్నారు.

# ఆందోళనకు గురయ్యా: సీఎం



అమరావతి (చైతన్య రథం): సింగపూర్ స్కూల్లో సంభవించిన అగ్నిప్రమాద ఘటన సమాచారంతో ఆదోళనకు గురయ్యానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడికి గాయాలయ్యాయన్న సమాచారంతో ఆందోళనకు గురైన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికపై పోస్టు చేశారు. 'సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న చిన్నారి శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను' అని చంద్రబాబు పోస్టు చేశారు.

## మోహినీజీ మరణం విచారకరం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గా సేవలందించిన రాజయోగిని దాదీ రతన్ మోహినీజీ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. 'ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటిన మహనీయురాలు రతన్ మోహినీజీ. సమాజానికి శాంతి, మానవతా విలువల సందేశాన్ని అందించిన ఆమె మరణం భారతీయ ఆధ్యాత్మిక ప్రపంచానికి తీరని లోటు. వ్యక్తిగతంగానూ నాకు ఎంతో బాధాకరం. దాదీ రతన్ మోహినీ జీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# భద్రతపై దృష్టిపెట్టండి

- సీఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు
- 11న ఆగిరిపల్లిలో పూలే జయంత్యుత్సవాలు
- ఎంపిక ప్రదేశాలను పరిశీలించిన మంత్రి కొలుసు



ఆగిరిపల్లి / ఏలూరు (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 11న నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి కొలుసు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు 11న ఆగిరిపల్లిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. 11న మహాత్మా జ్యోతిరావు పూలే రాష్ట్రస్థాయి జయంత్యుత్సవాలను ఆగిరిపల్లిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బలహీనవర్గాల పనిస్థలం వద్దకు వెళ్లి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకుంటారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించేవిలా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు , రజకులువంటి బలహీనవర్గాలకు వారికి అవసరమైన పనిముట్లు అందించడంతోపాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజకవర్గంలో సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందర్భంగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు, బహిరంగ సభకు సంబంధించి అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్‌కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్యననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ సభలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలువంటి ఏర్పాట్లు చేయాలన్నారు. హెలిప్యాడ్, బహిరంగ సభల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, స్థానిక అధికార్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి

**- మంత్రి లోకేష్**



అమరావతి (చైతన్యరథం): సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా.. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి.. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా, బలంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను.. అని ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు. సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# వీధి రౌడీలా మాట్లాడుతున్న జగన్


**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం**



తిరుపతి (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షుడు జగన్ వీధి రౌడీలా మాట్లాడటం మానుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. చిల్లర మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటించిన జగన్.. పోలీసులను బట్టలూడదీసి కొడతానని, వారి యూనిఫాంలు తీయిస్తానంటూ రెచ్చిపోయిన ఘటనపై స్పందించారు. పోలీసులు చట్టపరిధిలోనే పనిచేస్తున్నారన్నారు. తిరుపతిలో మంగళవారం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కడపలో మహానాడును ఘనంగా నిర్వహిసామన్నారు. పదవులు రాలేదనే ఆవేదన నేతల్లో ఉంది. త్వరలోనే అన్ని పదవులూ భర్తీ చేస్తాం. తిరుమలను గత ఐదేళ్లలో అపవిత్రం చేశారు. కూటమి ప్రభుత్వం తిరుమలకు పూర్వ వైభవం తీసుకొస్తోంది. వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల వ్యవహారంపై దర్యాప్తు జరుగుతుంది" అని అన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో ఇటీవలే హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కురబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన జగన్ మాట్లాడుతూ పోలీసు అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులను యూనిఫాం ఊడబీకి ఉద్యోగాల్లేకుండా చేస్తామని జగన్ హెచ్చరించారు. పోలీసుల బట్టలూడదీస్తానని జగన్ అనడం ఇదే మొదటి సారి కాదు. ఇంతకు ముందు కూడా పలు సందర్భాల్లో ఇదే విధంగా సంస్కారం లేకుండా మాట్లాడారు.

# ఏపీనుంచి మరో క్రికెట్ స్టార్

**కడప బిడ్డకు అభినందనలన్న చంద్రబాబు**




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌నుంచి మరో క్రికెట్ స్టార్ రావడం మనల్ని గర్వపడేలా చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు మంగళవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెడుతూ.. 'ఈసారి కడప నుంచి కూతురు వచ్చింది. శ్రీలంక మరియు దక్షిణాఫ్రికాతో జరిగే మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌కు భారత సీనియర్ మహిళా జట్టుకు ఎంపికైన ఎన్ శ్రీచరణికి అభినందనలు. అమ్మకు శుభాకాంక్షలు' అంటూ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మహిళల ముక్కోణపు వన్‌డే సిరీస్‌కు కడప క్రికెటర్

- శ్రీచరణికి మంత్రి లోకేష్ అభినందనలు
- రాష్ట్రానికే గర్వకారణమని ప్రశంస

అమరావతి (చైతన్యరథం): కడపకు చెందిన ఎన్ శ్రీచరణి ముక్కోణపు అంతర్జాతీయ వన్‌డే సిరీస్ కోసం భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక కావటంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రా క్రికెట్‌కు ఇది గొప్ప మలుపు అని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఆంధ్రులందరికీ గర్వకారణమన్నారు. ముక్కోణపు వన్డే సిరీస్ జట్టులో స్థానం పొందటం అసాధారణ ఘనత అన్నారు. ఆమె విజయాల కోసం తనతో పాటు మొత్తం ఆంధ్రప్రదేశ్ ఎదురుచూస్తోందన్నారు. ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.



# పంచాయతీల సమస్యలు పరిష్కరిస్తాం

- గిరిజన పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ
- పవన్‌ను కలిసిన ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం, గిరిజన సర్పంచులు



అరకు (చైతన్యరథం): గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంత్రివర్గంలో చర్చించి పరిష్కారానికి అవకాశం ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం నాయకులు, అల్లూరి సీతారామ రాజు జిల్లాకు చెందిన గిరిజన గ్రామాల సర్పంచులు మంగళవారం అరకులో పవన్ కళ్యాణ్‌ని కలిసి గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విద్యుత్ బిల్లులపై వడ్డీలు వేసి మరీ పంపుతుండడంతో పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయని, మైనర్ పంచాయతీలకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని పునరుద్దరించాలని కోరారు. వైసీపీ హయాంలో విద్యుత్ బిల్లుల పేరిట చెప్పాపెట్ట కుండా పంచాయతీల ఖాతాలు ఖాళీ చేశారని సర్పంచులు వాపోయారు. గిరిజన గూడెం/తాండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించి నిధులు మంజూరు చేయాలంటూ అర్జీసమర్పించారు. గిరిజన గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే సాయాన్ని రూ.5లక్షలకు పెంచాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు ఉపాధిఅవకాశాలు మెరుగుపర్చాలని కోరారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై చర్చించేందుకు గిరిజన గ్రామాల సర్పంచులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్రం నుంచి రావాల్సిన నిధుల విడుదల అంశంలోనూ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు అధ్వర్యంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు, గిరిజన గ్రామాలకు చెందిన సర్పంచులు పాంగి సునీత సురేష్, పెట్టెలి సునీత, పెట్టలి దాసుబాబు, తదితరులు పవన్ కళ్యాణ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# పీ- 4 తో పేదరిక నిర్మూలన

- డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో మంత్రి డోలా ప్రజెంటేషన్
- సీఎం చంద్రబాబు మానసిక పుత్రిక పీ-4
- చంద్రబాబు విజన్‌తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు
- దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



డెహ్రాడూన్ (చైతన్యరథం): పీ – 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. రెండోరోజు మంగళవారం సమావేశానికి హాజరైన మంత్రి డోలా ఏపీలో అమలు చేస్తున్న పీ – 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్‌ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు తన విజన్‌తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు. విజన్- 2047లో భాగంగా ఉగాది నాడు పీ- 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 శాతం ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డీ ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేల వరకు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలకు పెంచాలని మంత్రి డోలా విజ్ఞప్తి చేశారు. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం అందించాలని కోరారు. ఏపీలో వృద్ధులకు, ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ.143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

# కుమారుడికి ఎటువంటి ప్రాణాపాయం లేదు..

- అండగా నిలిచిన మోదీ, చంద్రబాబుకు ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

హైదరాబాద్(చైతన్యరథం): సింగపూర్‌లో వేసవి శిక్షణ తరగతులకు వెళ్లిన తన రెండవ కుమారుడు మార్క్ శంకర్ అక్కడ తర గతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయ పడ్డాడని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం ఉదయం సింగపూర్‌లో ఈ అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకుందన్నారు. అరకు పర్యటన లో గిరిజన గ్రామాల సందర్శనకు వెళ్లిన సమయంలో ఉదయం నాకు ఫోన్‌కాల్ వచ్చింది. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని నాసతీమణి అన్నా తెలిపారని చెప్పారు. ప్రమాదం చిన్నదే అని మొదట భావించానని.. అయితే ఒక చిన్నారి మృతిచెందడంతో పాటు 30 మంది గాయాల పాలవడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. చిన్నారి మార్క్ శంకర్‌కు కూడా చేతులు, కాళ్లపైన గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదంలో దట్ట మైన పొగ పీల్చడంతో ఊపిరితిత్తుల తోకి పొగ చేరినట్టు వైద్యులు ధృవీకరించినట్టు చెప్పారు. చిన్న గాయాలు అయినప్పటికీ ఊపిరితిత్తుల్లో పొగ చేరడంతో అది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. దీని నిమిత్తం ప్రస్తుతం బ్రాంకోస్కోపీ జరుగుతోందని, ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పినట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందడం విచారకరమని, వారితల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయాన్ని మొదట గుర్తించి పిల్లలను కాపాడిన భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం తన పెద్ద కుమారుడు అకీరా నందన్ పుట్టిన రోజు.. దురదృష్టవ శాత్తు ఈ రోజు నా చిన్న కుమారుడికి గాయాలు కావడం బాధాకరమన్నారు. విషయం తెలిసిన వెంటనే ప్రధాని కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. ప్రధాని మోదీ మాట్లాడి మార్క్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. వెంటనే సింగపూర్‌లో తగు వైద్య ఏర్పాట్లు చేయాలని భారత హై కమిషనర్‌కు ఆదేశాలిచ్చారు. ఇందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అరకులో ఉండగా ముఖ్య మంత్రి చంద్రబాబు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయం అందిం చేందుకు ముందుకు వచ్చిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి నిండు మనసుతో మార్క్ శంకర్ బాగుండాలని అభిలషించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, మంత్రులు నారా లోకేష్, అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, దుర్గేష్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, సహచర సినీనటులు, సినీ ప్రముఖులు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బట్టలూడదీస్తానంటూ పోలీసులకు బెదిరింపులా?

- పరామర్శకు వచ్చి జేజేలు కొట్టించుకుంటారా
- జగన్ తీరుపై మండిపడ్డ పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): చావు ఇంటికి పరామర్శకు వచ్చి జేజేలు కొట్టించుకోవటం పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికే చెల్లిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎద్దేవా చేశారు. పోలీసులను బెదిరిస్తూ జగన్ మాట్లాడటాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. రాప్తాడు నియోజకవర్గంలో మంగళవారం జగన్ మోహన్ రెడ్డి పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ పరామర్శకు వచ్చారా.. ఎన్నికల ప్రచారానికి వచ్చారా అని ధ్వజమెత్తారు. చావు ఇంటికి వచ్చి జేజేలు కొట్టించుకుంటున్నారని మండిపడ్డారు. పరామర్శ సమయంలో జగన్ నవ్వుతున్నాడో... ఏడుస్తున్నాడో అర్థం కావడం లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన జగన్ రెడ్డి మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను జగన్ చదివారని విమర్శించారు. పరీక్షల్లో కాపీ కొట్టినట్టుగా పేపర్లు చూసి చదువుతున్నారని ఎద్దేవా చేశారు. పాపిరెడ్డిపల్లిలో అనుకోకుండా జరిగిన సంఘటనను జగన్ రెడ్డి రాజకీయం చేస్తూ, గ్రామాల్లో తిరిగి ఫ్యాక్షన్ రెచ్చగొట్టేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చి చిచ్చు పెట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. జగన్ చిన్నాన్నను చంపితే న్యాయం చేయమని చెల్లలు సునీత అడుగుతోందని, చెల్లెలికి న్యాయం చేయలేని జగన్ ఇక్కడికొచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. తల్లి, చెల్లెళ్లకు న్యాయం చేయలేని జగన్.. లింగమయ్య



కుటుంబానికి ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. పోలీసులను గుడ్డలూడదీస్తానని జగన్ బెదిరించటం తగదన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యల మీద పోలీసులు స్పందించాలని సునీత డిమాండ్ చేశారు.

# 15 నుంచి ఇంటింటికీ మన మిత్ర

- వాట్సాప్ గవర్నెన్స్ సేవల వినియోగమే లక్ష్యం
- 9552300009 నెంబర్ సేవ్ చేసుకోవాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో ప్రతిఒక్కరి ఫోన్‌లో ఉండేలా చర్యలు
- సచివాలయ సిబ్బందితో అవగాహన కార్యక్రమం
- జిల్లా కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు
- కరపత్రాలు, వీడియో సందేశాలు సిద్ధం
- ప్రస్తుతం అందుబాటులో 250కి పైగా సేవలు
- రాబోయే రోజుల్లో వెయ్యికి పైగా పెంపు




అమరావతి (చైతన్యరథం): ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009ను రాష్ట్రంలోని పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లలో మనమిత్ర పేరుతో తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం తమకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తామున్న చోటునుంచే తమ సెల్‌ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా క్షణాల్లో ప్రభుత్వం నుంచి తమకు కావాల్సిన సేవలు పొందే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అను గుణంగా ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అనే వినూత్న సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మన మిత్ర పేరుతో మెటా వారి సహకారంతో తీసుకొచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పటికే ప్రజామన్ననలు చూరగొంటోంది. దీన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి ఇంటింటికీ మనమిత్ర పేరిట స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగం గా అన్ని జిల్లాల్లోని సచివాలయ సిబ్బంది తమ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతిఒక్కరి మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేయిస్తారు. అలాగే ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా ఉప యోగించాలి, దాని ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపైన ఆ కుటుం బంలో ఉన్నవారందరికీ అవగాహన కల్పిస్తారు.

## వ్యక్తిగత డేటా భద్రతకు డోకా లేదు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక మంచి సదుపా యం. దీన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన పని ఉండదు. ప్రజలంతా తమ సెల్ ఫోన్లలో మనమిత్ర వాట్సాప్ నెంబరు 9552300009ను తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలి. ప్రజల వ్యక్తి గత డేటా భద్రతకు ఎలాంటి డోకా ఉండదు. పూర్తి సురక్షితం. పౌరుల డేటాను వాట్సాప్‌తో కానీ మరే ఇతర సంస్థలతో కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పం చుకోరు. వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే డిజిటల్ సర్టిఫికెట్లకు చట్టబద్ధత కూడా ఉంది.

- ఐటీ, ఆర్టీజీ శాఖ

### ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశం

ఇంటింటికీ మన మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ పైన పూర్తి అవగాహన కల్పించేలా ఐటీ, ఆర్టీజీ శాఖలు కరపత్రం, ప్రత్యేక వీడియో సందేశా లను సిద్ధం చేశాయి. వీటిని క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ఆ కుటుంబసభ్యులకు ఆ కరపత్రాలు పంచడమే కాకుండా ఆ వీడియో సందేశాన్ని కూడా వారి వాట్సాప్‌లకు షేర్ చేయడం, ఆ గ్రామంలోని వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో షేర్ చేయడం వంటివి చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్ర మాన్ని ఆయా జిల్లాల్లో కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. వాట్సాప్ గవర్నెన్స్ నంబరు ప్రజలకు బాగా గుర్తుండిపోయేలా జిల్లా స్థాయి, గ్రామస్థాయిలలో కూడా విస్తృతంగా ప్రాచుర్యం కల్పిస్తారు.

### అందుబాటులో 250కి పైగా సేవలు

ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250 రకాల సేవలను అందిస్తోంది. జూన్ 12వ తేదీకల్లా 500లకు పైగా సేవలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. తరు వాత దశల్లో మొత్తం 1000కి పైగా సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిం చాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ప్రజలెవ్వరూ కూడా ఇకా ప్రభుత్వం నుంచి పొందవలసి న సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా జనన, మరణ ధృవీకరణ పత్రాల మొదలు, ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధృవీకరణ పత్రాలను తమ వాట్సాప్ ద్వారా ఇట్టే డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. తమ ఆధార్ అనుసంధాన మొబైల్ నెంబర్ సాయంతో ఈ సేవలు క్షణాల్లో పొందవచ్చు. ఈ దిశగా ప్రభుత్వంలోని అన్ని శాఖలను ప్రభుత్వ యంత్రాగాన్ని సమాయత్తం చేస్తున్నారు. కేవలం ఇవే కాకుండా బస్ టికెట్లు రిజర్వు చేసుకోవడం, విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్ను, నీటి పన్ను లాంటి చెల్లింపు లు కూడా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే సదుపాయం ఇందులో కల్పించా రు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆలయ సేవలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలన్నీ కూడా ఇందులో పొందే సుదపాయం కల్పించారు.

### మనమిత్ర..వినియోగం ఎంతో సులువు

- ముందుగా మీ మొబైల్ ఫోన్‌లో 9552300009 మన మిత్ర పేరిట సేవ్ చేసుకోండి.
- "హాయ్" అని ఆ నెంబర్‌కు సందేశం పంపండి.
- మీకు కావలసిన సేవను ఎంపిక చేసుకోండి.
- వెంటనే మీకు వాట్సాప్‌లో ఏఐ ఆధారిత చాట్ బాట్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభు త్వ సేవల జాబితా కనిపిస్తుంది.
- అందులో మీరు ఒక సేవను ఎంపిక చేసుకోండి లేదా వాయిస్ కమాండ్స్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు.(ఉదాహరణకు ఎలక్ట్రిసిటీ బిల్ పేమెంట్)
- కావాల్సిన వివరాలు పొందుపరచండి.
- మీరు కోరుకున్న సేవకు సంబంధించి చాట్ బాట్ మరికొన్ని అదనపు వివరాలను అడగొచ్చు. ఉదాహరణకు మీ ఆధార్ నంబరు, మీ మొబైల్ నెంబర్ లేదా సర్వీసు రిక్వెస్ట్ ఐడీ వంటివి.
- ఈ వివరాలు మీరు టెక్స్ట్ లేదా వాయిస్ రూపంలో అయినా ఇవ్వండి.
- సర్వీస్ కన్ఫర్మేషన్ పొందండి.
- మీరిచ్చిన వివరాలను ఒకసారి తనిఖీ చేసిన తర్వాత అందులో సిస్టమ్ మీకు రియల్-టైమ్ అప్‌డేట్స్ లేదా ఒక కన్ఫర్మేషన్ సందేశాన్ని పంపుతుంది.
- మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రశీదును డౌన్‌లోడ్ చేసుకోండి.
- వాట్సాప్ గవర్నెన్స్‌లోని చాట్ బాట్ మీకు ఈ ధ్రువీకరణ పత్రాలు, రశీదులు, లేదా అక్నాలెడ్జిమెంట్లను రూపొందించి అందజేస్తుంది.

# కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ అసాధారణ రికార్డు

- 43 ఏళ్లుగా తెలుగు ప్రజల గుండెల్లో టీడీపీ
- టీడీపీ సభ్యత్వం ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష
- రూ .5 లక్షల బీమా తో కొండంత భరోసా
- సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి



మచిలీపట్నం (చైతన్యరథం): దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటికి పైగా సభ్యత్వలతో తెలుగుదేశం పార్టీ అసాధారణ రికార్డును సొంతం చేసుకుందని కార్మికశాఖ మంత్రి, కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్రతో కలసి టీడీపీ సభ్యత్వ కార్డులను మంత్రి వాసంశెట్టి అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో వాసంశెట్టి మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల బీమా సదుపాయాన్ని పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ కొండంత భరోసాని కల్పిస్తోందని స్పష్టం చేశారు. 43 ఏళ్లగా తెలుగు ప్రజల గుండెల్లో పెట్టుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులేనని మంత్రి చెప్పారు. కార్యకర్తల సంక్షేమానికి మొదటి నుంచి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరిగే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అని అన్నారు. ప్రస్తుతం కేటాయిస్తున్న నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా కష్టపడి పని చేసిన వారిని ఎంపిక చేయడం పార్టీ నిబద్ధతకు నిదర్శనమని గుర్తు చేశారు. ఏ పార్టీకి లేనివిధంగా టీడీపీకి కార్యకర్తలే కొండంత బలమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వసనీయత పెంచాలన్నారు. పథకాల గురించి ప్రజలకు తెలియచేస్తూనే వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకల నారాయణ, కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేలతో భేటీ

కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాలలో చేపడుతున్న అభివృద్ధి అంశాలకు సంబంధించి జడ్పీ గెస్ట్ హౌస్‌లో ఆయా ఎమ్మెల్యేలతో మంత్రి వాసంశెట్టి సుభాష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా వారానికి ఒక రోజు గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల సమస్యలను ఎమ్మెల్యేలు నేరుగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచి.. ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

# తిరుపతిలో టీడీఆర్ కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగానికి టీడీపీ నేతల ఫిర్యాదు



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి మున్సిపాలిటీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచార ణ జరిపించి బాధితుల కు సత్వరమే న్యాయం చేయాలని రెవెన్యూ శాఖామంత్రి, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్‌కు తిరుపతి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తిరుపతికి విచ్చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్ మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలిసి ప్రజా సమస్యలపై కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జి.నర్సింహాయాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, ఊకా విజయ్‌కుమార్, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, జె.బి.శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, హేమంత్ రాయల్ తదిత రులు కలిసి గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వివరించారు. తొలుత శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యా లయంలో 2019-24 మధ్యలో జరిగిన అవినీతిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించినా దానిపై నేటికీ ఎలాంటి స్పందన లేదని, తుడా మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రోడ్లు నిర్మించి నాణ్యత లేకుండా పనులు చేసిన కాంట్రాక్టర్లకు విచారణ పూర్తయిన తర్వాతే బిల్లులు చెల్లించాలని మంత్రిని కోరారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి నష్టపోయిన బాధితులందరికీ న్యాయం చేయాలని విన్నవించారు. మంత్రి అనగాని బదులిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతీ ఒక్క బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# జగన్‌వి అహంకారపు మాటలు

పెనుకొండ (చైతన్యరథం): చట్టబద్ధంగా పనిచేస్తున్న పోలీసులపైనా, తమ ప్రభుత్వంపైనా ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని జగన్ రెడ్డిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. రాజకీయ ఉనికి కోసం మరోసారి శవ రాజకీయాలకు, ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరతీస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ముందుగా తన తల్లి, చెల్లెలితో పాటు చిన్నాన్న కూతురు సునీత కన్నీళ్లు తుడవాలని, వారికి న్యాయం చేయాలని హితబోధ చేశారు. ఈ మేరకు మంగళవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లిలో జరిగిన హత్య.. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణ అని, ఆ దుర్ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదని జగన్‌పై మండిపడ్డారు. శవ రాజకీయాల మీద జగన్ తన రాజకీయం నిర్మించుకున్నారన్నారు. ఆనాడు తండ్రి వైఎస్ మృతిని, తరువాత సొంత చిన్నాన్న హత్యను, కోడికత్తి ఘటనను రాజకీయం చేసి లబ్ధి పొందారన్నారు. జగన్ రాజకీయ కుట్రలు గమనించిన ప్రజలు 2024 ఎన్నికల ముందు గులకరాయి ఘటనను చీదరించుకున్న విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.



- పోలీసులపై, ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించం
- జగన్‌రెడ్డికి మంత్రి సవిత కౌంటర్
- చిత్తశుద్ధి ఉంటే ముందు తల్లికి, చెల్లెళ్లకు న్యాయం చెయ్
- శవాలతో రాజకీయం సరికాదు

**అహంకారానికి నిదర్శనం**

గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతిందన్నారు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. పాలించమని ప్రజలు అధికారమిస్తే...అయిదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో పబ్జీ గేమ్‌లు ఆడుకుంటూ కాలం వెళ్లదీశాడన్నారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అనంతపురంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే, దానికి జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టబద్ధంగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు. చట్టబద్ధమైన ప్రభుత్వంపైనా, పోలీసులపైనా ఇష్టారాజ్యంగా, అహంకారపూరితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు.

**ముందు తల్లి, చెల్లెళ్ల కన్నీళ్లు తుడువు**

జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా తన ఇంటి నుంచే నిరూపించుకోవాలని మంత్రి సవిత సూచించారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన దౌర్భాగ్యుడు జగన్ అని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో జగన్ విజయంలో కీలక పాత్ర విజయమ్మ, షర్మిలదేనన్నారు. అటువంటి వారిని ఇంటి నుంచి గెంటేసి, ఆస్తుల పేరుతో కోర్టుకు ఈడ్చారన్నారు. సొంత చిన్నానను చంపిన హంతకులను వెనకేసుకుని తిరుగుతున్న ఘన చరిత్ర జగన్‌దేనని ఆరోపించారు. అన్నా...ఆదుకో అని అభ్యర్థించిన సొంత చిన్నాన్న కూతురు సునీతను ఆదుకోవాల్సిందిపోయి, హంతకులను వెనకేసుకొచ్చి అధికార బలంతో బెదిరింపులకు దిగాడన్నారు. ఇటువంటి వ్యక్తి ఇప్పుడు అనుకోని దుర్ఘటనపై మొసలి కన్నీరు కారుస్తున్నాడని మండిపడ్డారు. ముందుగా నీ ఇంటిలో తల్లి, చెల్లెళ్ల కన్నీరు తుడిచిన తరవాత ఇతరులను ఓదార్చడానికి రావాలని మంత్రి సవిత హితబోధ చేశారు.

**ఆనాడు ఏమైంది నీ సానుభూతి**

జగన్ అయిదేళ్ల పాలనలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు సహా అమాయకులెందరో అత్యాచారాలకు, హత్యలకు గురయ్యారని మంత్రి సవిత ఆవేదన వెలిబుచ్చారు. ఎందరో ఆస్తులు కోల్పోయారన్నారు. 5 ఏళ్లలో ఏనాడూ ఏ ఒక్క బాధిత కుటుంబాన్నీ జగన్ పరామర్శించలేదని, ఆనాడు ఏమైందని జగన్ సానుభూతి అని ప్రశ్నించారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేసి, హింసించిన వ్యక్తి కోసం జైలుకెళ్లిన పరామర్శ చేసిన ఘనుడు జగన్ అని మంత్రి సవిత మండిపడ్డారు.

**చేసిన తప్పులకు శిక్షలు తప్పవు**

అధికారం ఉందనే గర్వం, అహంకారంతో కన్నుమిన్నూ కానకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించినప్పుడు మీకు రాజ్యాంగం, చట్టం గుర్తుకు రాలేదా. మీలాగే మేం కూడా తప్పుడు కేసులు పెట్టుంటే...నీతో సహా మొత్తం వైసీపీ నాయకులు ఇప్పటికే జైల్లో ఊచలు లెక్కపెట్టుకునేవారు. మా నాయకుడు, సీఎం చంద్రబాబు భారత రాజ్యాంగాన్ని అనుసరించి పాలించడం వల్ల బతికిపోయారని జగన్‌ను ఉద్దేశించి మంత్రి సవిత వ్యాఖ్యానించారు. చేసిన అక్రమాలకు, దౌర్జన్యాలకు, అవినీతికి చట్టానికి సమాధానం చెప్పి తీరాల్సిందేనని, చేసిన తప్పులకు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# అర్జీల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్




తిరుపతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో కన్నా మిన్నగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. తిరుపతి కలెక్టరేట్‌లో మంగళవారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి నుంచి, మంత్రుల వరకూ అందరూ పీజీఆర్ఎస్ అర్జీలను ప్రాధాన్యతల వారీగా పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఆదర్శ పరిపాలన దిశగా అనేక చర్యలు చేపట్టాం. దేశంలోనే మన రాష్ట్రం గ్రోత్ రేట్‌లో రెండవ స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. తిరుపతిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవతో రెవెన్యూ, మున్సిపల్ శాఖ మంత్రులు, సిసిఎల్ఏ, మునిసిపల్ శాఖ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, జెసి, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించి మోడల్ టౌన్షిప్‌గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపడుతున్నాం. శ్రీసిటీలో రెండవ దఫా భూ కేటాయింపు 2500 ఎకరాలకు కలెక్టర్, జేసి కృషి చేస్తున్నారు. ఈ భూములు పలు పరిశ్రమల స్థాపనకు అనుకూలం. ఒబెరాయ్ హోటల్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు చేస్తున్నాం. లులు మాల్, హయత్, తదితర సంస్థలు త్వరలో తిరుపతిలో ఏర్పాటు కానున్నాయి. టూరిజంను ఒక పరిశ్రమగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. తిరుపతిలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై చర్యలు తీసుకుంటాం. తిరుపతి జిల్లా పర్యాటక హబ్ గా అభివృద్ధి చేందేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. తిరుపతిని టూరిజం హబ్ గా చేసేందుకు ముఖ్యమంత్రి నుంచి పూర్తి సహకారం ఉంటుంది. పులికాట్ ముఖ ద్వార పూడికతీతకు 100 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపడతాం. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో తిరుపతి జిల్లాలో 34 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులో రానుంది. దీని కోసం శాప్ చైర్మన్ రవినాయుడి కృషి అభినందనీయం. జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు త్వరలో చేపడతాం. ప్రధానమంత్రి ప్రారంభించిన క్రిస్‌సిటీ పనులు వేగంగా జరుగుతున్నాయి. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్, సాగరమాల పనులు త్వరలో పూర్తి అయ్యేలా చర్యలు వేగవంతం చేశాం. రానున్న వేసవికి జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు. గతంలో విజన్ 2020 ద్వారా హైటెక్ సిటీ నిర్మాణంతో ఐటీ పరిశ్రమ విస్తరించి హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందింది. ఇప్పుడు విజన్ 2047 సాధనకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచ ప్రమాణాలతో రాజధాని అమరావతి నిర్మాణానికి అన్ని చర్యలు చేపడుతున్నాం. అమరావతితో పాటు విశాఖపట్నం రాయలసీమలో తిరుపతి, తదితర ప్రాంతాల అభివృద్ధికి విజన్ యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పీ 4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరికాన్ని నిర్మూలిస్తాం. తిరుపతి జిల్లా రూ.3,50,000 తలసరి ఆదాయంతో రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు. ఇతర ప్రజా ప్రతినిధులు వారి ప్రాంతాల్లో పీ-4 ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ప్రజల నుంచి రెవెన్యూ, భూ సంబంధ, ఇతర సమస్యలపై అర్జీలు తీసుకుని వాటిలో చాలావరకు పరిష్కరించాం. మరికొన్ని గడువు లోపు పరిష్కరిస్తామని మంత్రి అనగాని తెలిపారు.

# వైఎస్ అంటే ఎక్కడ శవం ఉంటే అక్కడ వాలిపోవడం..

- రెండు కుటుంబాల మధ్య గొడవ పెద్దది చేస్తున్నారు
- విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నం
- నేరచరిత్ర ఉన్న వైసీపీ నేతలు ఉత్తములా?
- నీ పాలనలో 2,866 మంది హత్యకు గురయ్యారు
- వారి కుటుంబాలను ఎప్పుడు పరామర్శిస్తావ్?
- వైఎస్ సునీతారెడ్డికి న్యాయం చేసే దమ్ముందా?
- తోపుదుర్తి బాధితుల చిట్టా ఇస్తాం...పరామర్శిస్తావా?
- జగన్‌రెడ్డి వ్యాఖ్యలకు ఎం.ఎస్.రాజు కౌంటర్




అనంతపురం (చైతన్యరథం): వై అంటే ఎక్కడ, ఎస్ అంటే శవం... ఎక్కడ శవం ఉంటే అక్కడ వాలిపోవడం జగన్మోహన్‌రెడ్డి శవరాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని జగన్‌రెడ్డి తీరుపై మడకశిర ఎమ్మెల్యే, టీడీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ధ్వజమెత్తారు. నీచ రాజకీయాలు, హత్యా రాజకీయాలు, నిరంకుశ పరిపాలన చేసిన ఆయన సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చి చంద్రబాబు పరిపాలనపై అడ్డగోలు విమర్శలు చేయడం ఆయన అవివేకమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో దాదాపు 2,866 హత్యలు జరిగాయని, ఆ కుటుంబాలను ఎప్పుడు పరామర్శిస్తావో చెప్పాలని నిలదీశారు. జగన్ పాలనలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం జరిగితే నాడు నోరు మెదపని వ్యక్తి.. నేడు ఏపీలోకి శవం ఉంటే తప్ప అడుగుపెట్టడం లేదు..ఇదేం న్యాయమని ప్రశ్నిం చారు. కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేధాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందా లని, తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాడంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతపురంలోని తన నివాసంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గంలో రెండు కు టుంబాల మధ్య జరిగిన గొడవలో దురదృష్టకరంగా ఒక వ్యక్తి చనిపోవడం బాధా కర మని, నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేశారన్నారు. ఈ మృతికి ఎవరికీ ఎలాంటి సంబంధం లేకపోయినా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి టీడీపీ నేతలకు ఈ హత్యలను అంటగట్టాలని చూస్తున్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. నేరచరిత్ర ఉన్న వైసీపీ నేతలు ఉత్తములా? అని ప్రశ్నించారు. తోపుదుర్తి బాధితుల చిట్టా ఇస్తాం...పరామర్శిస్తావా? అని నిలదీశారు. వైఎస్ సునీతారెడ్డికి న్యాయం చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు.

# ‘హంద్రీనీవా’ కాలువతో రాయలసీమ సుభిక్షం

- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- జూన్ 10కి పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు
- రతనాల సీమగా మార్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాయలసీమ ద్రోహి జగన్
- ఐదేళ్ల పాలనలో సీమ ప్రాజెక్ట్‌లపై నిర్లక్ష్యం
- హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులపై వైసీపీ నేతల విమర్శలు అర్థరహితం

పత్తికొండ (చైతన్యరథం): రాయలసీమను రతనాల సీమ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. హంద్రీనీవా పనుల పరిశీలనార్థం మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పనుల ప్రగతిని, శరవేగంగా జరుగుతున్న తీరును విలేకరులకు కూడా చూపించారు. ఆసియాలోనే అతి పొడవైన హంద్రీనీవా మెయిన్ కెనాల్ ఈ ఏడాది జూన్ 10వ తేదీకి పూర్తి చేయాలన్న లక్ష్యంతో రేయింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్న తీరును ఆయన వివరించారు. 2024 జూన్‌లో ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సరం తిరక్కుండానే హంద్రీనీవా మెయిన్ కెనాల్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం రాయలసీమ పట్ల అనుకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవాకు సంబంధించి ప్రధాన కాలువ, అనుబంధ కాలువలు కలిపి 700 కిలోమీటర్ల పొడవున 9 నెలల కాలంలో పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటం సరికొత్త రికార్డ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2020 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని వర్క్ ఆర్డర్లు ఇచ్చి, టెండర్లు పిలిచి, ప్రగల్బాలు పలికి తట్ట మట్టి కూడా తీయలేదని ధ్వజమెత్తారు. హంద్రీనీవా కాలువకు సంబంధించి గతంలో చంద్రబాబు హయాంలో ఏర్పాటుచేసిన 3850 సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా వైసీపీ ప్రభుత్వం వాడుకోలేకపోయిందన్నారు. కనీసం కరెంట్ బిల్లులు కూడా కట్టకుండా జగన్ ప్రభుత్వం చేతులెత్తేసిందని మంత్రి నిమ్మల విమర్శించారు.



### ప్రాధాన్య ప్రాజెక్టుల్లో చేర్చి..

ప్రతిష్టాత్మక హంద్రీనీవా మెయిన్ కెనాల్ పొడవు 565 కిలోమీటర్లుగా ఆయన విశదీకరించారు. రాష్ట్రంలోని పోలవరం, తదితర ఏడెనిమిది ప్రధాన ప్రాజెక్టులలో హంద్రీనీవాను చేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అందువల్లనే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రూ.3240 కోట్లు కేటాయించి రాయలసీమపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. హంద్రీనీవా పూర్తి చేయడం ద్వారా మెయిన్ కెనాల్ ఆయకట్టు పరిధిలోని అన్ని నియోజకవర్గ చెరువులను వాగులను నింపవచ్చని, తద్వారా భూగర్భ జలసంపద అపారంగా పెరుగుతుందన్నారు. ఉదాహరణకు పత్తికొండ నియోజవర్గంలో 70 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులన్నిటిని నింపితే 70 కిలోమీటర్ల మేర భూగర్భ జల సంపద పెరిగి భూములన్ని సస్యమలమవుతాయి అన్నారు. అలా కాకుండా ప్రధాన కాలువకే పరిమితమైతే కాలువకు ఇరువైపులా అటు అర కిలోమీటరు, ఇటు అర కిలోమీటరు మాత్రమే భూగర్భ జల వనరులు విస్తరిస్తాయన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా కాలువ లైనింగ్ పనులకు వైసీపీ నేతలు అడ్డు చెప్పడం, అర్థరహిత ఆరోపణలు చేయడం, అబద్ధాలు చెప్పడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని మంత్రి దుయ్యబట్టారు.

### సీమ ప్రాజెక్టులపై జగన్ నిర్లక్ష్యం

రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం, అన్యాయం జగన్మోహన్ రెడ్డి చేశాడని మంత్రి రామానాయుడు దుయ్యబట్టారు. గత టీడీపీ పాలన, గడచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల గణాంకాలను మంత్రి రామానాయుడు తులనాత్మకంగా వివరించి రాయలసీమకు జగన్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు రూ.4000 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.500 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన సంగతిని నిమ్మల గుర్తు చేశారు. నాడు టీడీపీ హయాంలో హంద్రీనీవా ఫేజ్ 1 లో 84 శాతం పనులు , ఫేజ్ 2లో 75 శాతం పనులు జరిగాయన్నారు. అలాగే రాయలసీమ ప్రాజెక్టులకు గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12,411 కోట్లు కేటాయిస్తే, ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే విదిల్చినట్లు నిమ్మల విమర్శించారు. హంద్రీనీవా లైనింగ్ పనులకు 2021లో జగన్ ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పుడు నోరెత్తని వైసీపీ నేతలు ఇప్పుడు లైనింగ్ పనులపై విమర్శలు చేయటం వారి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. హంద్రీనీవా పై మాట్లాడే నైతిక అర్హత వైకాపా నేతలకు లేదని ఖండించారు.

### వైసీపీ నేతల విమర్శలు అర్థరహితం

వైసీపీ హయాంలో ‘గాలేరు నగరి’ని హంద్రీనీవాతో తూరలతో ( పైపులు ) అనుసంధానించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వాకాన్ని మంత్రి నిమ్మల తప్పుబట్టారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు లైనింగ్ వద్దంటున్న వైసీపీ నేతలు పెద్దిరెడ్డి నిర్వాకానికి ఏం సమాధానం చెబుతారని నిమ్మల ప్రశ్నించారు. అందువల్ల చేతల ప్రభుత్వానికి, చేతకాని ప్రభుత్వానికి ఉన్న మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని వైసీపీ నేతల తప్పుడు మాటలు పట్టించుకోవద్దని రాయలసీమ ప్రజలకు నిమ్మల హితవు పలికారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని మంత్రి నిమ్మల పిలుపునిచ్చారు.

## ‘భోగాపురం’ పనులు 71 శాతం పూర్తి

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- విమానాశ్రయ నిర్మాణ పనుల పరిశీలన



విజయనగరం (చైతన్యరథం): భోగాపురం ఎయిర్ పోర్ట్ ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. మంగళవారం ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97 శాతం, ట్యాక్సీ వే 92 శాతంచ టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటీసీ 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకువచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు జరగుతున్న తీరు సంతృప్తికరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కేంద్రమంత్రి వెంట రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

## కల్తీ మద్యంతో పేదల రక్తం తాగి..

# నేడు నీతి కబుర్లా

- వైసీపీ నేత పేర్ని నాని విమర్శలకు మంత్రి కొల్లు స్ట్రాంగ్ కౌంటర్
- ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదవటం కాదు, కామన్‌సెన్స్ వాడాలి
- జగన్ హయాంలో మద్యం దందాపై విచారణ జరుగుతోంది
- అందరి బండారం బయటకు వస్తుంది
- మద్యం కుభకోణంలో ఎవరినీ వదిలేది లేదు



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో పేదల రక్తాన్ని తాగిన వైసీపీ నేతలు నేడు పారదర్శకంగా జరుగుతన్న మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని అర్థంలేని విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మంత్రి కొల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం విక్రయాలపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన ఆరోపణలను గట్టిగా తిప్పి కొట్టారు. వైసీపీ మద్యం కుంభకోణంపై విచారణ వేగవంతం కావడంతో ప్రజల దృష్టి మరల్చేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చిన ఆదేశాల మేరకు మీడియా ముందుకు స్క్రిప్ట్ తీసుకొచ్చి పేర్ని నాని అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పేర్ని నాని పై నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు.. కొంచెం కామన్‌సెన్స్ వాడాలన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో మద్యం మాఫియా చేసిన కుంభకోణాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. తప్పు చేయకుంటే ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని పిచ్చి మద్యాన్ని తెచ్చి ప్రజల ప్రాణాలు తీసింది వైసీపీ నేతలే. మద్యం స్కాంపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేయగానే తాడేపల్లిలో ఫైళ్లు తగులబెట్టారు. మద్యం షాపుల ముందు టీచర్లను కాపలా పెట్టిన ఘనత జగన్ రెడ్డిది. పేదల బియ్యాన్ని బొక్కితిన్ని పేర్ని కూడా నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మద్యంలో దోపిడీ లక్ష్యంతో గతంలో ఎక్సైజ్ శాఖను నాశనం చేశారు. ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో రూ.50 ఉండే క్వార్టర్ రూ.200కి అమ్మి ప్రజల్ని దోచుకున్నారు. మద్య నిషేధం చేస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని మంత్రి కొల్లు డిమాండ్ చేశారు. మద్యం దోపిడీకి ఎవరూ అడ్డు రాకుండా ఉండేందుకు డిస్టిలరీలను బెదిరించి, భయపెట్టి హస్తగతం చేసుకున్నారని తెలిపారు. మొత్తం కుంభకోణంపై సీఐడీ విచారణ జరుగుతోందని, ప్రతి ఒక్కరి పాత్రను బట్టబయలు చేసి చూపిస్తామని మంత్రి కొల్లు స్పష్టం చేశారు.

### నేడు పారదర్శకంగా మద్యం వ్యాపారం

వైసీపీ నేతలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజల్ని మభ్యబెట్టాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బెల్టు షాపుల గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు.. వైసీపీ పాలన ఐదు సంవత్సరాల్లో కొన్ని మండలాల్లో మద్యం షాపులే లేకుండా చేసి బెల్టుషాపులు ఏర్పాటు చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. దేశం మొత్తం దొరికే మద్యం బ్రాండ్లను ఏపీ నుండి తరిమేశారు. కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దారు. ఇదే అదనుగా కొంత మంది సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యాన్ని అక్రమంగా రవాణా చేసి జేబులు నింపుకున్నారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయం ఘోరంగా పడిపోయింది. 2019 నాటికి తెలంగాణతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం వ్యత్యాసం రూ.4 వేల కోట్లు ఉండగా, 2024 నాటికి రూ.42 వేల కోట్లకు చేర్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపును నిర్వహించింది. 90 వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి వచ్చింది. మరోవైపు ఎన్నికల హామీ మేరకు గీత కులాలకు 340 మద్యం షాపుల్ని కేటాయించాం. 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను తీసుకొచ్చాం. మరోవైపు మద్యం క్వాలిటీని 13 రకాలుగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో డిస్టిలరీ నుండి బయటకొచ్చినప్పటి నుండి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి బాటిల్ ట్రాక్ చేసేలా ఏర్పాటు చేశాం. గతంలో జగన్ రెడ్డి తరిమేసిన బ్రాండ్లను ఏపీకి తీసుకొచ్చాం. ఫలితంగా సరిహద్దుల నుండి మద్యం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించామని మంత్రి కొల్లు తెలిపారు.

### ఎవరినీ వదిలేది లేదు

జగన్ రెడ్డి హయాంలో తయారు చేసిన కల్తీ మద్యాన్ని డిపోల్లోనే దాచిపెట్టామని, వాటిని ఇప్పటికే పరీక్షించి నివేదికలు సిద్ధం చేశామన్నారు. సీఐడీ, సిట్ విచారణ వేగవంతంగా జరుగుతోందని, డిస్టిలరీల్లో విద్యుత్ బిల్లుల వినియోగాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. మీ అరాచకాలకు సంబంధించిన సాక్ష్యాలన్నీ భద్రంగా ఉన్నాయని, మద్యం దందా గుట్లు మొత్తం బయటకు వస్తుంది. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ప్రశక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# వాలంటీర్ల పేరుతో జగన్‌రెడ్డి వంచన



- ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ మోసగించారు
- గౌరవ వేతనం అంటూ వాడుకుని వదిలేశారు
- వారికి ఇచ్చిన హామీలపై క్యాబినెట్‌లో చర్చించాం
- ఆదుకునే దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తాం
- ఏజెన్సీలో సేంద్రీయ వ్యవసాయం పెరగాలి
- కేరళ తరహా పర్యాటకం అభివృద్ధి చెందాలి
- కురిడి రచ్చబండలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్





అరకు (చైతన్యరథం): వాలంటీర్ల పేరుతో గత పాలకులు వంచించారని ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండురోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసు కొచ్చారు. దీనిపై పవన్ మాట్లాడుతూ వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామని, అయితే వాలం టీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదని తెలి పారు. సరైన ఉత్తర్వు పత్రాలు, జీతభత్యాలను లేకుండానే వారిని నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింద న్నారు. ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేద ని గుర్తించారని వివరించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకుని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చా యో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నిం చాలని తెలిపారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీర్లను ఆదుకునే విషయం లో సరైన దారి వెతుకుతామని హామీ ఇచ్చారు.

**ఏజెన్సీలో వైసీపీ కనీసం 100 కిలోమీటర్ల రోడ్లు వేయలేదు**

కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాల్లో రూ. వెయ్యి కోట్ల ఖర్చుతో రోడ్లను నిర్మిస్తోంది. ప్రస్తుతం రూ.400 కోట్లు ఖర్చు చేశాం. మరో రెండు మూడు నెలల్లో రూ.600 కోట్లు రోడ్ల నిర్మాణం నిమిత్తం ఖర్చు చేయబోతున్నాం. వైసీపీ తన ఐదేళ్ల పాలన కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో కనీసం వంద కిలోమీటర్ల రోడ్లను వేయ లేకపోయింది. మొత్తం వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. ఎవరికి ప్రశాం తత లేకుండా పరిపాలించారు. వాలంటీర్ల దగ్గర నుంచి ప్రజలను, వ్యవస్థలను త్రిశంకు స్వర్గంలో పెట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడానికే సమయం సరిపోతోం ది. నాకు తెలిసినంత వరకు మద్యంలో రూ.25 వేల కోట్ల అవినీతి జరిగింది. దొరికిన కాడికి దొరికినట్టుగా దోచేశారని తెలిపారు.

**పోషకాహార లోపంపై దృష్టి సారిస్తాం**

ఏజెన్సీ గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి బాధితులు అధికంగా ఉన్నట్లు అధి కారులు చెప్పారు. జన్యు లోపాలు, ఇతర కారణాలతో పుట్టే పిల్లలకు పోషకాహార లోపం ఉన్నట్లు నా దృష్టికి వచ్చింది. దీనిని అధిగమించడానికి దృష్టి సారిస్తాం. మెరుగైన పోషక పదార్థాలు పిలల్లకు అందించేందుకు అంగన్వాడీలతో అనుసంధానం చేసి ప్రత్యేక పోషక పదార్థాలు అందేలా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడతాను. పాడేరులో కూడా గర్భిణులకు సంబంధించి ఆసుపత్రిలో సరైన వసతులు లేవని తన దృష్టికి వచ్చింది. స్కానింగ్ పనిచేయడం లేదని, రేడియోలజిస్ట్ లేరని తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**ఉమ్మడి వ్యవసాయంపై దృష్టి సారించాను**

ఉద్యోగ అవకాశాలు కావాలని యువత కోరుతున్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించింది. పనిచేయాలన్న బలమైన తపన ఉన్న వారికి సరైన ఉపాధి, ఉద్యోగం చూపించాలన్నది కూటమి ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి వ్యవసాయం మెరుగైన ఫలితాలు ఇస్తుంది. ఇక్కడ ఉండే భూమిని ఉపయో గించుకొని సేంద్రీయ వ్యవసాయం చేస్తే మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. కురిడి గ్రామంలో 400 ఎకరాలకుపైగా భూమి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాంటి భూమిలో ఔషధ మొక్కలు, పండ్లు, పూల పంటలు వేస్తే అధికంగా ఆదాయం వస్తుంది. పని చేయకుండా డబ్బులు రావాలంటే ఈ రోజుల్లో కుదిరే పనికాదు. ఉపాధి కల్పించ డానికి మేము సిద్ధంగా ఉన్నాం. తెగల పెద్దలంతా కలిసి ఓ ఒప్పందానికి వచ్చి ఉమ్మడి వ్యవసాయం చేస్తే మంచి ఆదాయం వస్తుంది. యువతకు సరైన ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు.

**కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేద్దాం**

ఏజెన్సీలో 2.5 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు. మరో లక్ష ఎకరాల కాఫీ పంట సాగు చేసేందుకు జిల్లా కలెక్టర్ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అనుమతి కల్పించాలని కోరారు. పది సెంట్ల భూమి ఉంటే పంచాయతీరాజ్ పరిధి లో నరేగా నిధులు నుంచి నిధులు ఇచ్చి, దాని నుంచి ఆదాయం పొందే మార్గాలను మేము చూపిస్తాం. మన ఇంటి పెరట్లో సాగు చేసుకునే విధంగా, శ్రద్ధగా పంటలను వేస్తే మంచి ఆదాయం లభిస్తుంది. దీనికి అన్ని విధాల నేను సహకరిస్తాను. మరోసారి పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను నుంచి అధికారు లను పంపించి సాగు పద్ధతులు గురించి మీకు వివ రించే ఏర్పాట్లు చేస్తాను. మొదటగా కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేసి ప్రయోగాత్మకంగా ఉమ్మడి సాగు గ్రామంగా తీర్చిదిద్దుదాం. మీరు వేసే పంటలు మార్కెట్‌కు వెళ్లేలా విశాఖపట్నం నుంచి ఇతర ప్రాంతా లకు ఎగుమతి అయ్యేలా అధి కారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. కురిడి గ్రామం నా ప్రస్థానానికి దారి చూపించిన గ్రామం. కాబట్టే గుర్తుపెట్టుకుని ఇక్కడికి వచ్చాను. కురిడి గ్రామ అభివృద్ధికి తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇతర సమస్యలను కూడా ప్రాధాన్య క్రమంలో పరిష్కరించు కుందాం.. కాస్త సమయం ఇవ్వాలని కోరారు.

**సాంస్కృతిక పర్యాటకం పెంచుదాం**

సినిమా, టీవీ సీరియల్స్ రూపొందించే వారికి ఉపయోగపడేలా వసతులు ఏర్పాటు చేయాలి. హోం స్టేలను ఏర్పాటు చేసుకోండి. దీనివల్ల ఆదాయం, అభివృద్ధి రెండూ జరుగుతాయి. సినిమా షూటింగ్‌ల సమయంలో స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. టూరిజం శాఖ నుంచి పక్కా ప్రణాళికతో ఇక్కడ అభి వృద్ధి, షూటింగులు పెంచేలా చర్య లు తీసుకుంటాం. స్థానికంగా ఉండే భాషలు, సంప్రదా యాలు విరాజి ల్లేలా పర్యటకం అభివృద్ధి చెందాలి. దీనివల్ల స్థానిక యువత ఉపాధి పొందాలి. పర్యటకం అభివృద్ధి చెందే సమయంలో ప్రకృతికి ఏ మాత్రం విఘాతం కలగకూ డదు. ప్రకృతి అందాలు మరింత పెంచేలా నిర్మాణాలు ఉండాలి. పర్యావరణం రక్షించే అభివృద్ధి ప్రస్థానం అన్నిం టా అవసరం. సిమెంట్ నిర్మాణాలు ఇష్టాను సారం చేపట్టడం వల్ల సహజ సిద్ధమైన అందాలు మాయమవుతాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు పాటించి ఏజెన్సీ ప్రాంతంలో ఏ మాత్రం విధ్వంసం లేకుండా ముందుకు వెళ్లాలి.

**కేరళ తరహాలో ప్రత్యేక అభివృద్ధి**

కేరళ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక గ్రామ దేవతల ఉత్సవాలకు విదేశాల నుంచి కూడా పర్యాటకులు తరలి వస్తుంటారు. వారి సంస్కృతిని ప్రతిబింబిస్తూ నమ్మిన దేవతలకు మనస్ఫూర్తిగా ఉత్సవం చేసే కార్యక్రమాన్ని అంతా కలిసి పండగలా చేస్తారు. అలాంటి సాంస్కృతిక టూరిజం మన ఏజెన్సీ ప్రాంతంలోనూ రావాలి. కుల ధ్రు వీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఈ రోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాను. వ్యసనాలు, గంజాయి వద్దు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎస్.దొన్నుదొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం

- ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): నగరంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం, రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. కేంద్ర విదేశీ వ్యవహారాల సహా య మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్ వాటిని ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌రావు, వై.సుజనా చౌదరి, జాయింట్ సెక్రటరీ(పీసీపీ), అండ్ సీపీవో కె.జె.శ్రీనివాస్, రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్ష పాల్గొన్నారు.

అంతకుముందు కేంద్ర సహాయ మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహూకరించారు. అనంతరం ఆధునీకరించిన పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఆ తర్వాత స్టాలిన్ సెంట్రల్ మాల్‌లోని నాలుగవ అంతస్తులో రీజనల్ పాస్ పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో అమరావతిలో కేంద్ర విదేశాంగ శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పా టు కానుందని తెలిపారు. విజయవాడలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పాస్ పోర్ట్ తీసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా ప్రాంతీయ పాస్‌పోర్ట్ కేంద్రాన్ని తీర్చిదిద్దిన రీజ నల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్షను కొనియాడారు. వైజాగ్‌లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఉండటంతో పాస్ పోర్టుల జారీలో ఆలస్యం జరిగేదని, ఇకపై ఆలస్యం ఉండదని, వారం పదిరోజుల్లో పాస్‌పోర్ట్ జారీ అవుతుందన్నారు. వైజాగ్‌తో పాటు విజయవాడలో కూడా పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రావటం ఈ ప్రాంతం ప్రజలకు చాలా ఉప యోగంగా ఉంటుందన్నారు. పాస్‌పోర్ట్ కోసం ప్రతిరోజూ 600 నుంచి 2000 మంది దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 లక్షల పాస్‌పోర్టులు ఈ కార్యాలయం నుంచే మంజూరు అవుతున్నాయన్నారు. అలాగే అమరావతి ప్రాంతంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్‌లకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదాలు తెలిపారు.

# ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే ఘోర అపచారం

- సీతమ్మ అమ్మవారి మెడలో తాళి కట్టడం సరికాదు
- హిందూ మతాన్ని అగౌరవపరిచేలా వ్యవహరించారు
- చెప్పులేసుకుని యాగశాలలోకి వెళ్లిన ఘనుడు జగన్
- ఆయనలానే ఆ పార్టీ ఎమ్మెల్యేలు నీచంగా ప్రవర్తిస్తున్నారు
- ఘటనపై దర్యాప్తు చేయిస్తామని సీఎం చెప్పారు
- టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ రాంప్రసాద్

మంగళగిరి (చైతన్యరథం): ఆలూరు వైసీపి ఎమ్మెల్యే విరూపాక్షుడు సీతమ్మ అమ్మవారి మెడలో తాళి కట్టడం అపచారమని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. దేవత మెడలో తాళిబొట్టు కట్టిన ఆయన హిందూ మతాన్ని అగౌరవపరిచేలా వ్యవహరించారన్నారు. రాజు ఏ విధంగా ఉంటే బంట్లు కూడా ఆ విధంగా ఉన్నట్లు..జగన్‌లా ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఆ విధంగా ఉన్నారని వ్యాఖ్యానిం చారు. జగన్ తన ఇంట్లో ఉగాది ఉత్సవాల కోసం వెంకటాయపాలెంలో నాలుగైదు కిలో మీటర్ల దూరంలో గుడి ఉండగా వెళ్లకుండా ఇంట్లోనే దేవాలయ సెట్టింగ్ వేసి తాము గుడికెళ్లం.. గుడే మా వద్దకు రావాలని కోరుకున్నారు. ఎవరైనా ప్రసాదం ఇస్తే పక్కన పడేయడం ఆయనకు అలవాటు..అక్షింతలిస్తే కింద పడేస్తారు. ఏ మతాన్ని గౌరవించరు. రాజకీయాలకైతే ఏ మతాన్ని అయినా వాడుకుని వదిలేయడం ఆయనకు అలవాటు. హిందువు అనిపించుకోవడానికి గంగలో మునుగుతాడు. చర్చిలకు వెళ్లి తాను క్రిష్టియన్ ని అని చెప్పుకుంటాడు. ఏ ఎండకాగొడుగు పట్టే వ్యక్తి అని విమర్శించారు.

**ఏ ఎండకా గొడుగు పడతారు**

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జగన్ యాగం చేయిస్తే చెప్పులేసుకుని వెళ్లారు. యాగశాలలోకి వెళ్లాలంటే చొక్కానే వేసుకోరు..అలాంటి యాగశాల వద్దకు చెప్పులేసుకుని వెళ్లిన వ్యక్తి జగన్. చంద్రబాబు చొక్కా వేసుకోకుండా నిష్టగా, పద్ధతిగా యాగం చేస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు టీటీడీ ఆచారం ప్రకారం సతీసమేతంగా వెళ్లాలి. టీటీడీ ఛైర్మన్‌గా అపాయింట్ చేసే వారికి భార్య ఉండాలనే నిబంధన కూడా ఉంది. ముఖ్యమంత్రి సతీసమేతంగా వెళ్లి పట్టువస్త్రాలు ఇవ్వాల్సి ఉంది. జగన్ టీటీడీలో పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు సతీసమే తంగా ఏనాడూ వెళ్లలేదు. ఆయన హయాంలో 300 దేవాలయాలపై దాడులు జరిగా యి. రామతీర్థంలో శ్రీరాముడిపై అపచారం జరిగింది. తప్పును సమర్థించుకోవడానికి పిచ్చోడు తగులబెట్టారని చెప్పారు. అంతర్వేదిలో రథం దహనం చేశారు..అమ్మవారి గుడిలో వెండి సింహాలు దొంగతనం జరిగింది. శ్రీశైలం దేవాలయంలో ఘోర అపచారం జరిగింది. టీటీడీలో



చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో దోచుకోవడానికి ప్రయత్నించారు. చంద్రబాబు తిరుమల వెళ్లినప్పుడు ముంతాజ్ హొటల్‌ను అక్కడ నుంచి తొలగించాల్సిందిగా భక్తులు కోరగా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకున్నారు. తిరుమల చుట్టుపక్కల వ్యాపార సంస్థలేవీ ఉండకూడదని ఆజ్ఞలు జారీ చేశారు. టీటీడీ వారు గతంలో వ్యాపార సంస్థల కు ఇచ్చిన స్థలాలను కూడా రద్దు చేశారు. లడ్డూల్లో నాణ్యమైన నెయ్యి వాడామని జగన్ చెప్పుకున్నారు. సిట్ చేత దర్యాప్తు చేపడితే కల్తీ నెయ్యి వాడినట్లు తేటతెల్లమైంది. అనంతరం అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్నారు. తిరుమలలో తయారు చేసే లడ్డూలో నాణ్యత లేదని, కల్తీ జరుగుతోందని, సరిచేసుకోవాలని 2023 ఏప్రిల్‌లోనే మేం ప్రెస్ మీట్ పెట్టి చెప్పాం. మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కల్తీ నెయ్యి బాగోతం బయటపడింది. జగన్ ఆలయాలపై జరిపిన దాడులను హిందూ మతం మీద జరిగిన దాడులుగా భావించాలి.

**ఎమ్మెల్యేతో క్షమాపణ చెప్పించలేదు**

అనంతపురంలో జగన్ రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని దాదాపు గంటపాటు ప్రసంగించారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షుడు చేసిన పనితో దేశంలోని కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఆలూరు ఎమ్మెల్యే తప్పు చేసినట్లు పత్రికలు, టీవీ ఛానళ్లు కోడై కూస్తున్నాయి. తాను క్షమాపణ చెప్పిస్తానని జగన్ ఒక్కమాట మాట్లాడలేదు. జగన్ కు మతంపై గౌరవం లేదు..పరమతాలపై కూడా గౌరవం లేదు..సాంప్రదాయాలను గౌరవించాలనే ఆలోచనే ఉండదు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు. ఆయన నాయక త్వంలో పనిచేసే అందరికీ ఈ తొమ్మిది నెలల కాలంలో ఒక్క ఆలయంపై కూడా దాడి జరగలేదు. ఒక్క పూజారికి కూడా ఎలాంటి అవమానం జరగలేదు. ఏ అర్చకుడికి ఎటు వంటి హాని జరగలేదు. తొమ్మిది నెలలు దిగ్విజయంగా పాలన సాగించాం. అన్ని మతాలను సమంగా చూస్తున్నాం. ఇప్పటికైనా జగన్ హిందూ మతంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఇలాంటివి జరగకుండా చూడాల్సిన అవసరముందని హితవుపలికారు. ఇటీవల మాజీ టీటీడీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అనవసర ఆరోపణలు చేశారు. వెంకటేశ్వర స్వామిని నల్లరాయి అన్న వ్యక్తి ఆయన. తన పిల్లల వివాహాలు క్రిస్టియన్ ఆచారాల్లో చేశారు. అలాంటి వ్యక్తికి వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. ఆయన హయాంలో అక్రమాలు, అన్యమత ప్రచారాలు జరిగాయి. ప్రాంగణంలో ముంతాజ్ హొటల్‌కు అనుమతి ఇచ్చారు. అనేక జరగరాని కార్యక్రమాలు జరిగాయి. ప్రసాదాల విషయంలో గొడవలయ్యాయి. ఇప్పటికైనా ఆయన చౌకబారు ఆరోపణలు మానాలని హితవుపలికారు. ఆరోపణలు మనుషులపై చేయాలి..దేవుళ్లపై కాదు. తప్పు జరగక పోయినా జరిగినట్లు మాట్లాడుతున్నారు. సీఎం, దేవాదాయ మంత్రి ఆనం రామనారాయ ణ దృష్టికి ఎమ్మెల్యే విరూపాక్షుడు చేసిన తప్పును తీసుకెళ్లాం. దర్యాప్తు చేయించి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని చెప్పారు. ఆగమ శాస్త్రం ప్రకారం ప్రతి గుడిలో ఆగమ శాస్త్ర కమిటీలు ఉండాలని కూడా దేవాదాయ మంత్రిని కోరాం. ఆయన అందుకు సాను కూలంగా స్పందించారని తెలిపారు.

# ఉనికి కోసం విషప్రచారం.. నీచ, నికృష్ట రాజకీయానికి పరాకాష్ట!

రాక్షసుడు ప్రభుత్వంలో ఉన్నా..ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్రానికే నష్టం. తన దోపిడీ రాజకీయాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, ఉనికి కాపాడుకోవడం కోసం ప్రభు త్వంపై అలవాటైన అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే పనిలో నిత్యం నిమ గ్నమై ఉంటాడు. కూటమి ప్రభుత్వంపై కుట్రలు, కుతంత్రాలు రచించడం ద్వారా తన స్వార్థ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటాడు. "రూల్ అఫ్ లా"ను తుంగలో తొక్కి ఐదేళ్లు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన నియంత, తుగ్లక్, నీరో చక్రవర్తి "జగనాసురుడు"గా పేరుగాంచిన జగన్‌రెడ్డి.. రాష్ట్రాభివృద్ధి గురించి ఏ రోజూ పట్టించుకోలేదు కానీ, గంజాయి, డ్రగ్స్, మద్యం మాఫియాలను ప్రోత్సహి స్తూ యువతను మత్తు పదార్థాల బానిసలుగా మార్చి నేర ప్రవృత్తిని పెంచాడు. రాష్ట్ర యువత భవిష్యత్తును నాశనం చేశాడు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న నేరాలకు జగన్ రెడ్డి పెంచి పోషించిన డ్రగ్స్, కల్తీ మద్యమే మూలం. ప్రజల ప్రశాంతతను హరించి సామాన్యులను, ప్రతిపక్షాలను, సొంత పార్టీలోని అసమ్మతి గొంతులను అణిచివేసి విధ్వం సకారి విధానాలతో పరిపాలన సాగించిన "జగన్ రెడ్డి"కి బుద్ధి చెప్పి ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా ఇంటికి పంపినా ఆయన తీరు మారలేదు..భాష మారలేదు..ప్రవర్తన మారలేదు. జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలన వల్ల రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడ్డాయి. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గాయి. ప్రజల ఆస్తులు దోచుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే దారిలో ప్రజలను మభ్యపెట్టి తన రాజకీయ లాభం కోసం హింసను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు.

పాపిరెడ్డిపల్లిలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణకు నీచ రాజకీయ రంగు పులిమి అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలని జగన్ రెడ్డి తపన పడుతున్నాడు. లింగమయ్య హత్య రాజకీయాలు, పార్టీలు, కులాలకు సంబంధం లేదు. వ్యక్తిగత కారణా లతో హత్య జరిగితే దానిని రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు. "యథా లీడర్ తథా క్యాడర్" అన్నట్టు జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను ఆదర్శంగా తీసు కున్న వైసీపీ నేతలు హద్దు లేకుండా అరాచకం చేయటంలో ఆరితేరారు. ఐదేళ్లు అధికార మదంతో కొల్లగొట్టిన దొంగ డబ్బుతో గుంటనక్కలు కన్నుమిన్నూ కానకుండా విర్రవీగా రు. ఎలా అయితే గొడ్డలిపోటును గుండెపోటుగా కథలు అల్లి అధికారంలోకి వచ్చాడో.. నేడు అదే తీరున నిత్యం శవాలు చుట్టూ కట్టు కథలు అల్లుకుంటూ ప్రజలకు అసత్యాలు వండి వడ్డిస్తున్నాడు. కానీ ప్రజలు ఇలాంటి దిగజారుడు రాజకీయాల్లో జగన్ మాస్టర్ డిగ్రీ సంపాదించాడని అర్థం చేసుకున్నారు. అందుకే కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా ఈడ్చి పడేశారు.

**రాష్ట్రాన్ని రావణకాష్టం చేసింది జగన్ కాదా?**

ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నిరంకుశత్వంలో ఉన్నామా అనే అనుమానం కలిగే లా కక్ష సాధింపులు, పగ, ప్రతీకారాలే లక్ష్యంగా జగన్ రెడ్డి పాలన చేశాడు. రజాకార్లు కూడా ఇంతటి నిర్బంధాలను కొనసాగించలేదు. ఫాసిస్టులను, నాజీలను గుర్తుకు తెచ్చిన హీనుడు జగన్‌రెడ్డి. అధికారం కోల్పోయినా అదే వంకర బుద్ధి, అదే నికృష్ట మాటలు. అసలు ఆయన రాష్ట్రానికి, ప్రజలకు చేసిన ఒక్క మంచి పని ఏమిటో చెప్పగలడా? వైసీపీ ఐదేళ్ల పాలనలో రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తోపుదుర్తి సోద రులు సాగించిన అరాచకాలు, దౌర్జన్యాలకు బలైన బాధిత కుటుంబాలు అనేకం ఉన్నాయి. ఆ కుటుంబాల కన్నీటి బాధలు జగన్ రెడ్డికి కనిపించలేదా? వైసీపీ హయాం లో తోపుదుర్తి సోదరులు తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారంటూ ఫేస్‌బుక్‌లో ఇటీవల పోస్టులు పెట్టిన ఓ యువకుడు రైలు పట్టాలపై శవమై తేలాడు.. అతని కుటుం బం పడే వ్యథ జగన్‌రెడ్డికి కనిపించలేదా? కనిపించదు ఎందుకంటే దేశం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేసే వాళ్ల కంటే గూండాగిరి, దాదాగిరి, హత్యలు, అత్యాచారాలు, భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే రాజకీయ నేరస్థులంటేనే జగన్‌రెడ్డికి వల్లమాలిన ప్రేమ. తోపుదుర్తి సోదరులు కొడవళ్లు, మారణాయుధాలతో రామగిరికి వారి అనుచరులను పంపించి అరాచకం చేయాలని కుట్రలు చేశారు. అడ్డుకున్న తోపుదుర్తిలో ఓ బీసీ ఎస్సైపై దౌర్జన్యం చేశారు. అసలు అనంతపురం జిల్లాలో 45 మందిని పొట్టనపెట్టుకున్న చరిత్ర వైసీపీది. అనంతపురానికి హత్య రాజకీయాలు తప్ప జగన్ రెడ్డి అభివృద్ధి అనేది ఏనాడైనా చేశాడా?

జాకీ బ్రాండ్‌కు బట్టలు తయారుచేసే పేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీని వైసీపీ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయేలా చేశారు. యువతకు నిరుద్యోగం మిగిల్చారు. జగన్ పాలనలో వైసీపీ గుండాలు అధికార దుర్వినియోగానికి పాల్పడి, గుత్తేదారులను పనులు చేయనీయకుండా భయభ్రాం తులకు గురిచేసి, వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. అతని పార్టీ నేతల బంధువులు, అనుచరులే డైరెక్టర్లుగా ఉన్న రాక్రీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇసుక, సిమెంట్, ఇను ము పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు. ఇది కదా బీహార్ తరహా పాలన అంటే జగన్‌రెడ్డి. మళ్లీ సీమలో రక్తచరిత్ర మొదలు పెట్టడానికి కుట్రలు చేయడానికి కాకపోతే అసలు రాప్తాడు ఎందుకు వెళ్లాడు? అధికార దాహం తీర్చుకోవడానికి ప్రశాం తంగా ఉన్న జిల్లాలో అరాచకం సృష్టించడానికి కుతంత్రాలు చేస్తున్నాడు. ఆయన పాదం ఎక్కడ పెడితే అక్కడ ఫ్యాక్షన్ బూతం మళ్లీ బుసలు కొడుతుందని ప్రజలు భయప డుతున్నారు.

**జగన్ పాలనలో చరిత్ర హీనంగా పోలీసు వ్యవస్థ**

విశాఖ జిల్లాలోని వైసీపీ పార్టీకి చెందిన ఎంపీ భార్య, కొడుకు, ఆడిటర్‌లను కిడ్నాప్ చేశారు. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ సంఘటన 48 గంటల వరకు పోలీసు లకు తెలియలేదు. ఈ కిడ్నాప్ గురించి అప్పటి డీజీపీ ఇచ్చిన వివరణను చూసి ప్రజలు నవ్వుకున్నారు. పోలీసులే భక్షక భటులై సొంత పార్టీ పార్లమెంట్ సభ్యులను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టారు. రాజధాని ప్రాంతంలో రాళ్లు, చెప్పు లతో దాడిచేస్తే ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆనాటి డీజీపీ సెలవిచ్చారు. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తూ జగన్ రెడ్డి పైశాచిక విధానాలు గుడ్డిగా అమలు చేయడం ద్వారా ఆయన పాలనలో పోలీసు వ్యవస్థ చరిత్రహీనంగా మిగిలిపోయింది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ 2021-22 సంవ త్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన నివేదికలో మన దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి పాలన ఉంది ప్రజల స్వేచ్ఛా, స్వాతం త్ర్యాలను ఎలా హరిస్తున్నారనే అంశాలను ప్రత్యేకంగా పొందుపర్చారు. గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా మైనర్లపై నేరాల్లో 152 శాతం, మహిళలపై 36 శాతం, మిస్సింగ్ కేసుల్లో 84 శాతం పెరుగుదల ఇది జగన్‌రెడ్డి అప్రజాస్వామిక పాలనకు నిదర్శనం. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి వాడుకోవడం వల్ల రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అవడంతో శాంతి భద్రతలు అదుపుతప్పాయని ప్రజలు అర్థం చేసుకోబట్టే 11 ఇచ్చి రాక్షసపాలన నుంచి విముక్తులయ్యారు.

**నాడు రాజ్యాంగానికి తూట్లు**
**- నేడు 'రెడ్‌బుక్' అంటూ గగ్గోలు**

కక్ష సాధింపుల కోసమే గద్దెనెక్కిన జగన్‌రెడ్డి పాలనలో తొలి ఆరు నెలల్లోనే ఆత్మహ త్య చేసుకునే స్థాయిలో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు వేధింపులతో మొదలు పెట్టి, చేయని తప్పుకు చంద్రబాబు అరెస్టు చేయించే స్థితికి దిగజారిపోయాడు. ఎంత మందిపై తప్పుడు కేసులు పెట్టారో, ఎన్ని రకాలుగా వేధించారో అసలు లెక్కే లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అని పదేపదే కలవరిస్తున్న ఆయన తాను అధికారంలో ఉన్న ఐదేళ్లూ హక్కు లకు పాతరేసి, నోరెత్తితే అరెస్టులు చేసి, ఫేస్‌బుక్‌లో పోస్టులు ఫార్వర్డ్ చేసినందుకే హిం సించి, అర్ధరాత్రి గోడలు దూకి మరీ విపక్ష నేతలను అరెస్టు చేయించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. ఆపరేషన్లు చేయించుకున్న వాళ్లనూ ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు రోడ్డు మార్గంలో తీసుకెళ్లి నరకం చూపించిన ఆయనకు నాడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? ఇప్పుడు అదే జగన్ నోట అన్ని సాక్ష్యాలు, ఆధారాలు ఉన్న కేసుల్లో వారిని అరెస్టు చేయగానే 'అన్యాయం, అక్రమం' అని వింటుంటే దొంగే దొంగ అని అరిచినట్టు ఉంది. దళితుడిని బెదిరించిన వల్లభనేని వంశీ, బూతులు మాట్లాడిన పోసాని, దళితురా లిని హత్య చేసిన నందిగం సురేష్ వీరందరూ మంచివారా? జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. తల్లిని, చెల్లిని సోషల్ మీడియాలో బూతులు తిట్టించిన చరిత్ర హీనుడి చేత నీతులు చెప్పించుకునే పరిస్థితిలో కూటమి ప్రభుత్వం లేదని తెలుసుకోవాలి.. తన ఐదేళ్ల హయాంలో చేసిన అరాచకాలు మరిచిపోయి 'మళ్లీ వస్తాం..అన్నీ నోట్ చేసు కుంటున్నాం..బట్టలూడదీసి నిలబెడతాం' అని పోలీసులను బెదిరిస్తున్న ఆయనకు ప్రజాస్వామ్యంపై ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవచ్చు.

*- స్వరూప, అనలిస్ట్*

# భూ కబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

**వైసీపీ నేతల దందాపై బాధితుల గోడు - అర్జీలు స్వీకరించిన మంత్రి ఆనం**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, భవ న నిర్మాణ కార్మికుల సలహా కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు అర్జీలు స్వీక రించారు. ఈ సందర్భంగా భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తన భూమిని వైసీపీకి చెందిన సుధాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డికి అమ్మగా పూర్తిగా డబ్బులు ఇవ్వకుండా తన చేత బలవంతంగా సంతకాలు పెట్టించుకుని డబ్బులు అడిగితే స్తంభానికి కట్టేసి కొట్టార ని సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన చింపిరి కదిరిప్ప ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళితే కారుతో గుద్ది చం పేందుకు యత్నించారని తెలిపారు. దళితుడినైన తనకు ఎటువంటి న్యాయం జర గలేదని, న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నాడు.

తమకు ఆళ్లగడ్డ పట్టణంలో మూడు సెంట్ల స్థలం ఉందని.. దాన్ని పంచాయతీ సెక్రటరీ ఆక్రమించి తన తమ్ముడి పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని నంద్యాల జిల్లా కోయిలకుంట మండలం కంపమల గ్రామానికి చెందిన వై.మోహన్‌కృష్ణ ఫిర్యాదు చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

గత ప్రభుత్వం తమకు ఇంటి పట్టాలు ఇంటి స్థలం చూపించకపోవడంతో తాము అద్దెలు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన అంజ నికుమారి తెలిపారు. తమకు ఇంటిస్థలం ఇప్పించి ఆదుకోవాలని విన్నవించింది.

తాము 1989లో మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలో ఇంటి స్థలం కొనుగోలు చేయగా 2019లో కబ్జా దారులు తమ స్థలాన్ని ఆక్రమించి మట్టిని తవ్వేశా రని గుంటూరు రూరల్ పెదపలకలూరు గ్రామానికి చెందిన పాములపాటి సుజాత తెలి పింది. దీనిపై గత ప్రభుత్వంలో అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేద ని..దయచేసి న్యాయం చేయాలని వేడుకుంది.

కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నా వైసీపీ నేతలు తమ భూమిని కబ్జా చేసి కంచె వేసుకున్నారని అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలానికి చెందిన బండమీద కమ్మపల్లి గ్రామానికి చెందిన అపూర్వకుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. అధికారులు కోర్టు ఉత్తర్వులు





అమలు చేసేలా చూడాలని నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

తాను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఇంటిని తనకు స్వాధీనం చేయకుండా సమ్మెట రత్తయ్య తన మనుషులతో బెదిరిస్తున్నాడని పల్నాడు జిల్లా పిడు గురాళ్ల పట్టణానికి చెందిన వీరంకి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తనకు ఇంటిని అప్పగించేలా చూడాలని వేడుకున్నాడు.

వర్క్ ఆర్డర్ ద్వారా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ నిర్మాణం, అదనపు గదుల నిర్మాణం చేపట్టగా అయితే అది నేషనల్ హైవేలో పోతుం దని నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం గుండుపల్లికి చెందిన కె.లక్ష్మమ్మ తెలి పింది. సదరు పాఠశాలకు రావాల్సిన బిల్లులు తమకు ఇంకా రాలేదని.. నష్టపరిహారాన్ని ఇప్పించి ఆదుకోవాలని వేడుకుంది.

తాను కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రర్ చేయించుకున్న భూమిని కబ్జాదారులు ఆక్రమించుకున్నారని గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కె.చైతన్య ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

# బెజవాడకు బాసటగా.. బుడమేరు ప్రక్షాళన

**విజయవాడ వాసులకు శుభవార్త చెప్పిన కూటమి ప్రభుత్వం**

**బుడమేరు వాగు ప్రక్షాళనను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**రూ.39.05 కోట్లతో మరమ్మతులు..త్వరలో పనులు అప్పగింత**

**2014-19 హయాంలోనే రూ.464 కోట్లతో పనులకు టెండర్లు**

**వైసీపీ అధికారంలోకి వచ్చాక పనులను రద్దు చేసిన జగన్‌రెడ్డి**

**బుడమేరు డైవర్షన్ పూర్తి చేయకపోవడంతోనే విజయవాడకు వరదలు**

**భవిష్యత్‌లో వరదలు రాకుండా ఉండేలా బాబు సర్కార్ గట్టి చర్యలు**

బుడమేరు వాగు ప్రక్షాళనను పట్టించుకోకుండా వదిలేయడంతో గతేడాది వచ్చిన వరదలకు విజయవాడ ప్రజలు సర్వం కోల్పోయి నిర్వాసితులయ్యారు. పెద్ద పెద్ద ప్రాజె క్టుల సంగతి దేవుడికెరుక... కనీసం తక్కువ నిధులు కేటాయించి బుడమేరును ఆధునికీ కరించినా విజయవాడ ప్రజలకు కొంత ఉపశమనం కలిగేది. కానీ జగన్‌రెడ్డి ఇవేం పట్టించుకోలేదు. 2014-2019లో చంద్రబాబు ప్రభుత్వం బుడమేరు వాగు విస్తీర్ణం, ఆధునికీకరణకు నిధులు కేటాయించి పనులు కూడా మొదలుపెట్టింది. జగన్‌రెడ్డి అధికా రంలోకి వచ్చాక బుడమేరు పనులను నిలిపివేశాడు. చంద్రబాబు హయాంలో ఓకే చేసిన టెండర్లు రద్దు చేశాడు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా బుడమేరును నిర్లక్ష్యం చేశా డు. వైసీపీ అనుయాయులు దొరికిన కాడిక బుడమేరు వాగు పరిధిలోని భూమినీ ఆక్ర మించారు. ఫలితంగా వచ్చిన వరదలకు మొత్తం విజయవాడ, చుట్టుముట్టు గ్రామాల ప్రజలు తీవ్ర ధన, ప్రాణ నష్టాన్ని చవిచూశారు. 24 మంది ప్రాణాలు కోల్పోయారు. రూ.1000 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఈ పాపం జగన్ రెడ్డిది కాదా?

## వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు ఆక్రమణలు

విజయవాడలో బుడమేరును వైసీపీ నేతలు 70 ఎకరాల మేర ఆక్రమించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి పాత ఛానల్ విజయవాడలోని గొల్లపూడి మీదుగా విద్యాధరపురం, గుణదల, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికెపాడు వరకు ప్రవహి స్తోంది. విజయవాడ నగర పరిధిలోనే 8, 9 కిలోమీటర్ల మేర బుడమేరు ఉంది. అదే విధంగా విజయవాడ నగర గ్రామీణాన్ని అనుకుని 10.2 కిలోమీటర్ల మేర ప్రవహి స్తోంది. నగర పరిధిలో 202 ఎకరాల్లో ఉండగా 70 ఎకరాల్లో 3051 అక్రమ నిర్మాణా లు కట్టినట్లు అధికారులు గుర్తించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బాపులపాడులో 50 ఎకరాల మేర కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. దాదాపు 30 ఎకరాల్లో వెదురు బొంగుల తోట వేశారు. బాపులపాడు మండల పరిధిలో బుడమేరు పరివాహక ప్రాం తంలో గట్టు వెంబడి 10 ఎకరాల్లో పామాయిల్ తోటను సాగు చేస్తున్నారు. బుడమేరు ను 25 మీటర్ల మేర పూడ్చేసి ఆరు అడుగుల మేర మెరక చేశారు. దీంతో ఆ ప్రాంతంలో బుడమేరు పిల్లకాలువను తలపిస్తోంది. అదేవిధంగా గన్నవరంలో రియల్ ఎస్టేట్ వ్యాపా రులు ఆక్రమణలతో బుడమేరు కుచించుకుపోయింది.

## బుడమేరు వరదతో విజయవాడ ప్రజల విలవిల

సెప్టెంబర్‌లో వచ్చిన కృష్ణానది, బుడమేరు వరదలకు ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రజలు అపార నష్టాన్ని చూశారు. ప్రాథమిక అంచనా ప్రకారం నష్టం రూ.1,000 కోట్ల వరకూ నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా. జిల్లావ్యాప్తంగా ప్రజలకు మౌలిక సదుపా యాలు, సేవలు అందించే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు రూ.532.5 కోట్ల మేర నష్టం వాటిల్లింది. వ్యవసాయం, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో భారీనష్టం సంభవించింది. రవాణా రంగానికి రూ.34.50 కోట్లు, పర్యాటక రంగానికి రూ.20 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లు 950 కిలో మీటర్ల మేర ధ్వంసమయ్యాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి రూ.200 కోట్ల నష్టం సంభవించింది. విజయవాడ రైల్వే డివిజన్ వరదల కారణంగా రూ.30 కోట్ల మేర ఆదాయాన్ని నష్టపోయింది. డివిజన్ పరిధిలో 75 శాతం రైళ్లను గత ఐదు రోజులుగా రద్దు చేశారు. వరదల వల్ల 24 మంది ప్రాణాలు కోల్పోయారు.

## వరద బాధితులకు అండగా చంద్రన్న

విజయవాడకు వరదలు సంభవించిన అర్ధరాత్రి నుంచే సీఎం చంద్రబాబు రంగం లోకి దిగి సాహాయక చర్యలను ముమ్మరం చేశారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేస్తూ వరద బాధితులకు భరోస కల్పించారు. ఆహారం, పునరావాసం వంటివి ఏర్పాటు చేసి ఒక తండ్రిలా ప్రజల బాగోగులు చూశారు. విజయవాడ నగరం సాధారణ స్థితికి వచ్చే వర కూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. హైదరాబాద్ పర్యటన రద్దు చేసుకొని విజయవాడ కలెక్టరేట్‌ను తాత్కాలిక సీఎం కార్యాల యంగా మార్చుకొని అక్కడే బస చేశారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. వరద ప్రాంతాల్లో 7 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించారు. వరద ప్రాంతాల్లో 122 బోట్లు, 37 డ్రోన్లతో పనులు చేయించారు. దాదాపు కోటి మందికిపైగా సరిపడ ఆహారాన్ని వరద సహాయక చర్యల్లో భాగంగా విజయవాడలో పంపిణీ చేశారు. బుడమేరు ఆపరేషన్ చేపడతామని, భవిష్యత్తు లో ఇబ్బంది రాకుండా చూస్తామన్నారు. గత 5 ఏళ్లలో డ్రైన్ లన్నీ నాశనం చేశారని, అన్నీ కూడా ఆధునికీకరిస్తామని తెలిపారు.

## పరిహారంతో పాటు ప్రక్షాళన

విజయవాడ వరదల కారణంగా నష్టపోయిన 4,21,698 మందికి రూ.625 కోట్ల ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసింది. కుటుంబానికి రూ.25 వేలు చొప్పున ఈ పరిహారం పంపిణీ చేశారు. నీట మునిగిన ఇళు ్లు, వాహనాలు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలకు ప్రభుత్వం అదనంగా రూ.10,000ల నుంచి రూ.2 లక్షల వరకు పరి హారం ప్రకటించింది. ఆపరేషన్ బుడమేరులో భాగంగా.. ఆ పరివాహక ప్రాంతవారికి ఇతర చోట్లకు తరలించి శాశ్వత పునరావాసం కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదే శించారు. విజయవాడకు భవిష్యత్తులో వరద ప్రమాదం లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా బుడమేరు వాగుపై డీపీఆర్ తయారు చేయాలని అధికారులకు సీఎం ఆదేశిం చారు. కరకట్టలకు గండ్లు పూడ్చడం, కాలువ కట్టలు, మళ్లీ గండ్లు పడకుండా చేయడం, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు సంబంధించి కేంద్రం నుంచి గ్రాంటు రూపంలో నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుక చర్యలు తీసుకున్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పను లు చేయాలని అధికారులకు సూచించారు.

## 40 వేల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా నిర్మాణం

బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యం 17,500 క్యూసెక్కులుగా ఉంది. ఈ కారణం తో పాటు కట్టలు బలహీనంగా ఉండటం వల్ల సెప్టెంబరు వరదలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడను ముంచేసింది. కాల్వ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేలా అధాకరులు నివేదిక సిద్ధం చేస్తున్నారు. బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచ డంతో పాటు 40 వేల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా కట్టలను పటిష్ఠపరచాలని నిర్ణయించారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా 2014-19లో రూ.464 కోట్లతో పనులు ప్రారంభించి 80 శాతం పూర్తిచేశారు. మిగి లిన పనులు పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి కొల్లేరు వరకు ఓల్డ్ చానల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. బుడమే రు చానల్‌కు సమాంతరంగా ఓల్డ్ ఛానల్‌ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయనున్నారు.

## బుడమేరు మరమ్మతులకు రూ.39.05 కోట్లు విడుదల

గత ఏడాది ఆగస్టులో విజయవాడను అల్లకల్లోలం చేసిన బుడమేరు అభివృద్ధికి ప్రభుత్వం పరిపాలనా ఆమోదాన్ని తెలిపింది. బుడమేరు మరమ్మతుల కోసం మొత్తం రూ.39.05 కోట్లు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. బుడమేరు డైవర్షన్ చానల్ మెకానికల్, విద్యుత్ పరికరాల మరమ్మతులకు రూ.1.08 కోట్లు కేటాయించారు. 3.840 కిలోమీటర్ నుంచి 4.340 కిలోమీటరుకు కుడి, ఎడమ వైపున వరద రక్షణ నిర్మాణానికి రూ.37.97 కోట్లు కేటాయించింది. మొత్తంగా బుడమేరు మరమ్మతుల కోసం రూ.39.05 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ పనులకు త్వరలో టెండర్లను పిలిచి పనులు ఖరారు చేయనున్నారు. బుడమేరుకు శాశ్వత వరద నివా రణపై కూడా ప్రభుత్వం దృష్టిసారించింది. బుడమేరు వరద పూర్తిస్థాయి నివారణకు రూ.3,250 కోట్లతో ఒక ప్రణాళిక సిద్ధమయింది. ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు సాఫీగా వరద మళ్లింపునకు రూ.912 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు.

*- ప్రవీణ్ బోయ, అనలిస్ట్*

# 2029లో పులివెందులలో టీడీపీదే విజయం

**ఇన్చార్జి మంత్రి సవిత, కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు తావేలేదు నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి కుప్పంతో సమానంగా పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగరాలి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి తెలుగు తమ్ముళ్లకు ఇన్చార్జి మంత్రి పిలుపు**



పులివెందుల, (చైతన్యరథం): వచ్చే సాధారణ ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, రానున్న స్థానిక సంస్థల్లోనూ పసుపు జెండా రెపరెపలు ఖాయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. పులివెందులలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పులివెందుల టీడీపీ కార్యకర్తల పోరాటం తిరుగులేనిదన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్కసారి ఛాన్స్ అంటూ బ్రతిమాలిడిన జగన్ కు పులివెందులలో 93 వేల మెజార్టీ వస్తే... 2024 నాటికి 60 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారెందరికో వచ్చిందన్నారు. 2029 ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా కాంట్రాక్టర్లందరూ బిల్లులు చెల్లించామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...టీడీపీ నాయకులు, సానుభూతి పరులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు.

### పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు కుప్పం, పులివెందులను వేర్వేరుగా చూడడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలను కుప్పం మాదిరిగానే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

### స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామని ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేదోడి ఆకలి తీర్చామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇవ్వబోతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

### మహానాడును విజయవంతం చేద్దాం

కోటీ రెండు లక్షలకు పైగా కార్యకర్తల బలం టీడీపీ సొంతమని మంత్రి సవిత తెలిపారు. ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా తెలుగు తమ్ముళ్లు తమ భుజాన ఉన్న పసుపు జెండాను దించకుండా టీడీపీని విజయతీరాలకు చేరుస్తున్నారన్నారు. అందుకే ఏ పార్టీలోనూ దక్కని గౌరవం టీడీపీలో కార్యకర్తలకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేశ్...కార్యకర్తలకు అండగా నిలుస్తూ, జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. వారి కష్ట సుఖాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల కేటాయింపులో నిజమైన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే మహానాడును కడపలో నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు కడపకు రానున్నారని, వారందరికీ సంతృప్తి గొలిపేలా సేవలందించాలని మంత్రి సవిత కోరారు. కడప జిల్లా తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా మహానాడుకు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### సమస్యలను పరిష్కరించుకుంటాం

పార్టీలో చిన్న చిన్న సమస్యలున్నాయని, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి పార్టీలోనూ ఇటువంటివి సహజమేనని మంత్రి సవిత తెలిపారు. ఆ సమస్యలను కూర్చొని పరిష్కరించుకుంటామన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, ఫోన్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించొచ్చునని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి, శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సహ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలపై దృష్టి పెట్టండి

### ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు....

### 12మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గరికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సాయం అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని శ్రీరామ్ అన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

### పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

పార్వతీపురం, (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం, పూతికవలస గ్రామానికి చెందిన మంగ వెంకటరాజు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 1,20,483 /- ల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, ఈరోజు ఎమ్మెల్యే గారు క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. కార్యక్రమంలో కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, రమేష్, యువరాజ్, అనంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలి

కొత్త చెరువు, (చైతన్యరథం): విభిన్న ప్రతిబావంతుల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకొద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. సత్యసాయిజిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త చెరువు మండల కేంద్రంలోని సత్యసాయి బాబా భజన మందిరంలో దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కల్సి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ,మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు తల్లిదండ్రులకు చేయూతను అందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ అధికారులకు వారి ఉపాధ్యాయ బృందానికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని వివిధ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఆదినారాయణ, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు.









# ఆదర్శ పాఠశాలకు ఫర్నీచర్ పంపిణీ

## అందజేసిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష

రాజవొమ్మంగి, (చైతన్యరథం): మండలంలోని రాజవొమ్మంగి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హడ్కో ఆర్థిక సహాయంతో సుమారు 27 పాఠశాల లకు ఫర్నిచర్‌ను ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వట్టిగడ్డ రిజర్వాయర్ ద్వారా పంట పొలాలకు నీరు వెళ్లే కాలువ మరమ్మత్తుల పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ ను బ్రష్ట్ పట్టించారని మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చాలా చోట్ల ఇరిగేషన్ పనులకు కూడా నిధులు కేటాయించిందని అన్నారు. ఈ క్రమంలో పదిలక్షల రూపాయలతో ఈ వట్టిగడ్డ రిజర్వాయర్ కాలువ మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ గారు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి ముప్పన కేశవ్, సర్పంచ్ జీ రమణి, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మాజీ సొసైటీ సభ్యులు జి తాతారావు, జనసేన పార్టీ నాయకులు త్రిమూర్తులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి

## డీఆర్సీ మీటింగ్‌లో ఇన్చార్జి మంత్రి నిమ్మల

కర్నూలు, (చైతన్యరథం): జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని ఈ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం జరిగిన డి ఆర్ సి సమావేశ అనంతరం ముఖ్యాంశాలను, వివిధ శాఖల సమీక్ష అంశాలను పాత్రికేయులు సమావేశంలో వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ కి వ్యవసాయం అతికీలకమైనది కాబట్టి ఎన్డీఏ ప్రభుత్వం రైతు ప్రయోజనాలు ప్రాతిపదికగా పనిచేస్తుందన్నారు. ఐదేళ్ల జగన్ రివర్స్ పాలనలో ఇన్పుట్ సబ్సిడీ 20,000 నుంచి 16,000కు కుదిస్తే కూటమి ప్రభుత్వం రాగానే పాతిక వేలకు పెంచిన సంగతి ప్రస్తావించారు. ఇన్సూరెన్స్ ని మర్చిపోతే రైతును మర్చిపోయినట్లే. జగన్ మర్చిపోయిన ఇన్సూరెన్స్ ని మన ప్రభుత్వం రాగానే మళ్లీ పునరుద్ధరించినట్లు చెప్పారు. యాంత్రికరణ గత ఐదేళ్ల పాలనలో మటుమాయమైపోగా ఇప్పుడు వరి నాట్లు, వరి కోత యంత్రాలు, ఆయిల్ ఇంజన్లు వంటి అనేక వ్యవసాయ పరికరాలు సబ్సిడీ మీద అందజేస్తున్నామన్నారు. మిర్చి పంట ధరల విషయంలో ముఖ్యమంత్రి కలగజేసుకుని గిట్టుబాటు ధర కలగజేసిన విషయం మీ అందరికీ తెలుసు అన్నారు. నిన్న గాక మొన్న ఆక్వా రంగంలో ఏర్పడిన సంక్షోభం గురించి కేంద్ర మంత్రి తో మాట్లాడా రని అన్నారు. ఉల్లి అంటే కర్నూలు,. కర్నూలు అంటే ఉల్లి!. ఉల్లి ధరల విషయంలో ఏర్పడ్డ ఒడిదుడుకులను చక్క దిట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. స్టోరేజ్ ప్లాంట్లు ఏర్పాటు ఆవశ్యకతను సభ్యులు చెప్పారని, నేను కూడా స్వయంగా గుర్తించానని త్వరలో కర్నూల్ లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిద్దాం అన్నారు. అలాగే జిల్లాలో ఇరిగేషన్ సమస్యల మీద సభ్యులు అనేకమంది ప్రస్తావించిన అంశాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ లో కూడా ఉన్నాయని మంత్రి చెప్పారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా, ఇరిగేషన్ మంత్రిగా ఈ సమస్యలన్నింటినీ వారి దృష్టికి నేను కూడా తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దాం అన్నారు.ముఖ్యంగా పశ్చిమ కర్నూలు ప్రాంత దుర్భిక్షం గురించి నారా లోకేష్ నాతో ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా చెప్పారని రామానాయుడు వివరించారు. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్‌కు ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. గత ప్రభుత్వంలో హంద్రీనీవా పనుల కోసం ఒక్క రూపాయి గాని, తట్ట మట్టి పని గానీ చేయలేదని రైతులే చెబుతున్నా రన్నారు. రాయలసీమలోని 25 శాతం లోపు పూర్తయిన ప్రాజెక్టు పనులను పనులను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. ప్రజా ప్రయోజనార్థం వీటన్నిటిని పున పరిశీలించి కొనసాగించే ప్రయత్నం చేద్దాం అన్నారు. వేదావతి, పత్తికొండ, గురు రాఘవేంద్ర, వంటి ప్రాజెక్టులను తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాన్ని సాధించే విధంగా ఇరిగేషన్ శాఖ కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలసి ప్రధాని మోదీ సహకారంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలో నాణ్యమైన విద్యను అందించేందుకు నారా లోకేష్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ మోడల్ స్కూల్ స్థాపనకు, 1o1 టీచర్లు ఏర్పాటుకు ఆయన శ్రమిస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత మునుపెన్నడు లేనివిధంగా రాయలసీమలో 95 శాతం రిజర్వాయర్లను నింప గలిగామన్నారు. ఇప్పటికి కూడా రిజర్వాయర్లలో 73 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది గతేడాదితో పోలిస్తే రెట్టింపు. అందువల్ల రానున్న వేసవిలో నీటి ఎద్దడి ప్రశ్న ఉత్పన్నం కాదని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా కర్నూలు జిల్లాలో వేసవి లో తాగునీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రామానాయుడు వివరించారు. జగన్ ప్రభుత్వం జలజీవన్ మిషన్ కింద రాష్ట్రానికి ఇచ్చిన నిధులను కూడా దారి మళ్ళించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రిని కలిసి జలజీవన్ మిషను 2027 వరకు పొడిగింప చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ కర్నూలు జిల్లాను కూడా పారిశ్రామికంగానూ, హార్టికల్చర్ పరంగాను, డ్రోన్స్ హబ్ గాను, ముఖ్యంగా కరవురహిత ప్రాంతంగాను తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మలు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పరిశ్రమల మంత్రి టీజీ భరత్ తో పాటు, జిల్లాలోని శాసనసభ్యులు, కలెక్టరుతో సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సీఎస్సార్ నిధులతో ఆర్వో, ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నూతన సభ్యుల ఎన్నిక మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఎక్కువమంది వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చాలావరకు పేదవాళ్లు ఉంటారని, వారిని మానవత్వంతో దగ్గరికి తీసుకుని మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గుర్తింపు తీసుకురావాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ప్రమాదాలకు గురైన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తి అయితే ఇక నుంచి ఈ ప్రాంత ప్రజలకు అటువంటి సమస్యలు ఉండమన్నారు.త్వరలో 20 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మించి రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుందన్నారు.ఆసుపత్రికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇకనుంచి ఆసుపత్రికి ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ప్రతిరోజు మున్సిపాలిటీ వాటర్ వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ప్రయోజనాలకే కూటమి తొలిప్రాధాన్యత

## మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎన్నెస్పీ కెనాళ్లలో పూడిక తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

చిలకలూరిపేట, (చైతన్యరథం): రైతుల ప్రయోజనాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడదని, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు సంకల్పం కచ్చితంగా సాకారమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్.ఎస్.పీ కెనాల్ మెయిన్ కెనాల్ పరిధిలోని ఎన్.ఆర్ మేజర్, పెదనందిపాడు,, తుర్లపాడు మేజర్ కాలువల్లోని కంప, పూడిక తొలగింపు పనుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా ఎక్సకవేటర్



నడిపి పనులు ప్రారంభించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. కోటిరూపాయల వ్యయంతో, ప్రధాన మేజర్లలో 24చోట్ల పూడిక తొలగింపు పనులు ప్రారంభించడం జరిగిందని, పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు.

ఏదో మొక్కుబడిగా కాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా పూడికతీత పనులు జరగాలన్నారు. నీటిప్రవాహానికి ఎక్కడ అడ్డంకులు ఉన్నాయో గుర్తించి, రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పనులు చేయాలన్నారు. తొలగించిన కంపను కాలువగట్లపై అలానే వదిలేయకుండా వెంటనే దాన్ని తొలగించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. నీటిసంఘాల అధ్యక్షులు రైతులతో మాట్లాడుతూ, పనుల్ని నిత్యం పర్యవేక్షించాలని పుల్లారావు చెప్పారు. కంప, పూడిక తొలగింపు ఎప్పట్లోగా పూర్తిచేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించగా, నెలలోపు పూర్తిచేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు. నెలతర్వాత మరలా పనులు పరిశీలిస్తానని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే, సరిగా చేయని పనుల్ని మరలా కాంట్రాక్టర్ తో చేయిస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్ర రత్తయ్య, వెంకట రత్తయ్య, రాఘవయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోపూరి రామారావు, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, తోకల రాజేష్, పోతురాజు, కల్లూరి శ్రీనివాసరావు, డి.ఈ శ్రీనివాసరావు అధికారులు తదితరులున్నారు.



# టీడీపీ సభ్యత్వాల నమోదులో అసాధారణ రికార్డు

## మంత్రి వాసంశెట్టి వెల్లడి

మచిలీపట్నం, (చైతన్యరథం): దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం పార్టీ అసాధారణ రికార్డును సొంతం చేసుకుందని ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి సభ్యత్వం కార్డులను మంత్రి చేతుల మీదగా అందజేశారు. టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల భీమా సదుపాయాన్ని పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ కొండంత భరోసాని కల్పిస్తుందని స్పష్టం చేశారు. 43 ఏళ్లగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులేనని మంత్రి చెప్పారు.

# వ్యవస్థలను బ్లాక్ మెయిల్ చేస్తావా

## జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధ్వజం

గుంటూరు, (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని,ఎక్కడ శవం దొరికితే అక్కడ జగన్ రెడ్డి గద్ద లాగా మారి, ఊసరవెల్లి లాగా తన రంగును,మాటను మారుస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా జగన్ రెడ్డి తీరులో ఎటువంటి మార్పు కనిపించటం లేదు, ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలకు విసుగుచెందిన ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదనే విషయం తెలిసినా వైసీపీ తనతీరును మార్చుకోవడం లేదు, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలే హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడితే నోరు మెదపని జగన్ రెడ్డి ప్రస్తుతం ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నపుడు అన్ని వ్యవస్థలను వాడుకొని,ఇప్పుడు అదే వ్యవస్థ పై దాడి చేయడం అనేది ప్రజాస్వామ్య రాజకీయ నేత లక్షణం కాదని, అధికారంలో ఉన్నప్పుడు పోలీసు వ్యవస్థను వాడుకుని ప్రతిపక్ష నేతలపై భౌతిక దాడులు, తప్పుడు కేసులు పెట్టడానికి ఉపయోగించుకున్న ఆయన ఇప్పుడు విపక్షంలోకి వెళ్లే సరికి ఆ వ్యవస్థ బట్టలూడదీస్తానని హెచ్చరిస్తున్నారని ఇది మొత్తం వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయటమేనని, మీ బెదిరింపులకు ప్రజాస్వామ్య వ్యవస్థలు లొంగవని, ఒక పార్టీకి అధినేతగా ఉన్న జగన్ రెడ్డి ఇలాంటి భాషను మార్చుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు.

# ఛార్లెట్‌లో ఘనంగా టీడీపీ ఎమ్మెల్యేల మీట్ అండ్ గ్రీట్

అమరావతి, (చైతన్యరథం): అమెరికాలోని ఛార్లెట్‌లో ఎన్నారై టీడీపీ నాయకులు, తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమయింది. ఈ కార్యక్రమంలోనే పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు. వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు రెండు వందల మంది ఛార్లెట్ ఎన్నారైలు పాల్గొన్నారు. చార్లెట్‌లోని వెడ్డింగ్టన్ రోడ్డులో ఉన్న బావార్చి ఇండియన్ గ్రిల్ రెస్టారెంట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీరామారావు స్థాపించారని గుర్తుచేశారు. సినిమా నటుడి పార్టీ అన్నవారే చివరకు ఈ పార్టీలో చేరి అధికారాన్ని అందుకున్నారని చెప్పారు. ఈ రోజు అమెరికాలో ఇన్ని లక్షలమంది తెలుగువాళ్ళ ఐటీ రంగంలో ముందున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని చెప్పారు. ఆయన విజనరీ ఏ రాజకీయవేత్తకీ లేదని ఆయన తన ప్రసంగంలో ప్రశంసించారు.



ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఆయనకు ఎన్నారైలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీని గెలిపించేందుకు ముందుకువచ్చినట్లే రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిబాటలో పయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికోసం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని కోరారు. మరో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కూడా ఎన్నారైలు రాష్ట్ర ప్రగతికోసం ముందుకురావాలని కోరారు. చంద్రబాబు చేస్తున్న పనులకు, పథకాలను మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ ఎన్నారై టీడీపీ స్థానిక నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, రమేష్ ముకుళ్ళ, సతీష్ నాగభైరవ, రాజేష్ వెలమల మరియు ఇతర ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు సమన్వయపరచారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడిపితోపాటు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చివరన ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# నీచరాజకీయాల నిపుణుడు జగన్‌రెడ్డి

## గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి

విజయవాడ, (చైతన్యరథం): మాజీ సీఎం, వైకాపా అధినేత తీరు హత్యా రాజకీయాలకు పేటెంట్ లాంటిందని, గత ఎన్నికల్లో ప్రజలు పాతాళంలోకి తొక్కినా అతనికి అహంకారం తగ్గలేదని, వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే దాన్ని రాజకీయం చేయడం జగన్ నీచరాజకీయాలకు పరాకాష్ట అని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడులో జగన్ పర్యటనపై ఆయన స్పందించారు. ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శించారు ఈ సందర్భంగా ఏపీ పోలీసులపై వైకాపా అధినేత జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ వ్యాఖ్యలు చేశారు. వారి యూనిఫాంలు తీయిస్తానంటూ రెచ్చిపోయి మాట్లాడారు. దీనిపై వీరంకి గురుమూర్తి మండిపడ్డారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. పోలీసులపై చేసిన వ్యాఖ్యలను తక్షణం ఉ పసంహరించుకోవాలని, వారికి బహిరంగక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశం దయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం మరో బీహార్ గా మారిందని నాటి కేంద్రమే స్వయంగా వెల్లడించిన విషయాన్ని జగన్ గుర్తు చేసుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ప్రజాస్వామ్యం గుర్తుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వందల మంది టీడీపీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని, ప్రజలు జగన్ ను పాతాళంలోకి తొక్కినా అతనికి ఇంకా అహంకారం తగ్గలేదని, అహంకారం నెత్తికెక్కి పోలీసులను జగన్ విమర్శిస్తున్నారని, గతంలో




పోలీసులను బానిసలుగా చేసుకుని రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన విషయాన్ని మర్చిపోయావా జగన్ అంటూ వీరంకి నిలదీశారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించారని, అవినీతి, హింసాత్మక రాజకీయాలను భరించలేక ప్రజలు ఛీకొట్టి వైసీపీ పార్టీని 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు నేడు ప్రశాంతగా ఉన్నారని, ప్రజలు మక్కెలు విరగొట్టి 11సీట్లతో మోకాళ్లపై కూర్చోబెట్టినా జగన్ రెడ్డికి ఏ మాత్రం సిగ్గు రాలేదని ఎద్దేవా చేశారు. కామెర్లు వచ్చిన వాడికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుందన్నట్టు జగన్ తీరు ఉందని దుమ్మెత్తిపోశారు. అధికారంలో ఉ న్నప్పుడు పోలీసులను జేబు సంస్థగా వాడుకుని, విచ్చలవిడిగా ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, అడ్డగోలుగా అరెస్టులు చేయించిన జగన్ రెడ్డి నేడు నీతులు సూత్రాలు వల్లించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాపిరెడ్డిపల్లిలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణకి నీచ రాజకీయ రంగు పులిమి అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలని జగన్ చూస్తున్నాడంటూ వీరంకి నిప్పులు చెరిగారు. దిగజారుడు రాజకీయాల్లో జగన్ మాస్టర్ డిగ్రీ సంపాదించాడని తూర్పారపట్టారు. లింగమయ్య హత్య రాజకీయాలు, పార్టీలు, కులాలకు సంబంధం లేదని, వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే దాన్ని రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని, జగన్ తన తీరు మార్చుకోకపోతే వైసీపీకి ప్రజలంతా సమాధి కట్టడం ఖాయమని, జగన్..! నోటికి వచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి అనగాని దృష్టికి శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే బొజ్జల

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో



మంగళవారం నాడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేణిగుంట గ్రామంలో వేసవికాలంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపించి పేదలకు పట్టాలు ఇప్పించాలని విన్నవించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అర్జీలు సమర్పించామన్నారు. అనంతరం ఏప్రిల్ 15వ తారీకున శ్రీకాళహస్తిలో నిర్వహించే జాబ్ మేళా పోస్టర్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.



# నమ్మి ఆదరించిన ప్రజల రుణం తీర్చుకుంటాం

## ముగిసిన 50 రోజుల గడపగడపకూ కోటంరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): గడపగడపకూ 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్త కాలువ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ పతాక స్థూపాన్ని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 1వ డివిజన్ కొత్త కాలువ సెంటర్‌లో గడపగడపకూ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 50వ రోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు. ఘనంగా నిర్వహించారు. మూడుసార్లు వరుసగా ఒక నియోజకవర్గంలో విజయం సాధించడం ఓ చరిత్ర అని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తమను ఓడించాలన్న వేలకోట్ల కోటీశ్వరుల కుట్రలు అన్నీ అభాసు పాలయ్యాయన్నారు. నెల్లూరు రూరల్ ప్రజల అభిమానం ముందు కుట్రలు సాగలేదన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 50 రోజులు పాటు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగిందన్నారు. నెల్లూరు రూరల్ ప్రజల రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతోనే స్థానికంగా ప్రజా సమస్యలను గుర్తిస్తున్నామన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లోనే ఉంటామన్నారు. ప్రజల కోసమే మా అడుగులు ప్రజల కోసమే మా పోరాటం. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పట్ల రూరల్ ప్రజలకున్న అభిమానంతోనే 35 వేల భారీ మెజారిటీ సాధించామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 18 గ్రామ పంచాయతీలతోపాటు నగర పరిధిలోని నాలుగు డివిజన్లలో గడపగడప కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ప్రజలు నుంచి అనేక విజ్ఞప్తులు, స్థానికంగా పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వాటిలో 40 శాతం సమస్యలను పరిష్కరించామన్నారు. మిగతా సమస్యలను కూడా అతి త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. తమ కోసం కష్టం చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటామన్నారు.



# హత్యా రాజకీయాలే జగన్ పునాదులు

## నిప్పులు చెరిగిన రాయలసీమ టీడీపీ నేతలు

చిత్తూరు, (చైతన్యరథం): హత్యా రాజకీయాల గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దయ్యాలు సిగ్గుపడుతున్నది. చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే హత్యా రాజకీయాలతో ప్రారంభమైందని, ఆయన రాజకీయ పునాది సమాదుల నుండి ప్రారంభమైందని ,చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. అనంతపూర్ జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలంలో వైసీపీ కార్యకర్తను హత్య చేశారని పర్యటించినటువంటి జగన్మోహన్ రెడ్డి ,పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపైన, చంద్రబాబు నాయుడు, పైన పోలీసుల పైన పూనకం వచ్చినట్టు , గొంతు చించుకోవటం అతని యొక్క మానసిక స్థితిని తెలియజేస్తుంది. ముఖ్యంగా హత్యా రాజకీయాలకు ఆధ్యుడు జగన్మోహన్ రెడ్డి. వాళ్ళ తాత రాజారెడ్డి పచ్చి రక్తం తాగే ఫ్యాక్షనిస్టు కాదా?అని సూటిగా ప్రశ్నించారు. లింగమయ్య హత్య వాళ్ల వ్యక్తిగత గొడవలు ,వైసీపీ నాయకుల మధ్య ఆధిపత్యం పోరులో జరిగింది తప్ప, తెలుగుదేశం పార్టీకి దీనినీ అంటకట్టడం విచారకరం, విడ్డూరంగా ఉంది, జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో దాదాపు 5వేల హత్యలు చేయించి , రాష్ట్రంలో భయానకమైన వాతావరణాన్ని సృష్టించిన వ్యక్తి అని అన్నారు. పదివేల తప్పుడు కేసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,జనసేన కార్యకర్తలు ,బిజెపి కార్యకర్తలు పైన నమోదు చేయించి వేధింపులు గురి చేసిన వ్యక్తి అన్నారు. పోలీసులను ఉద్దేశించి బట్టలూడిదీసి నిలబెడతాను! మీ ఒంటిపైన కాకి గుడ్డలు లేకుండా చేస్తాను! అని ఉత్తర ప్రగల్బాలు పలకడం విచిత్రంగా ఉంది. పోలీసులను ఉద్దేశించి చంద్రబాబు నాయుడుకు వాచ్మెన్ లాగా పనిచేస్తున్నారని మాట్లాడటం పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే అవుతుంది. ఒకప్పుడు ఇదే పోలీసుల్ని తనకు కావలసిన విధంగా వాడుకొని, పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించినటువంటి జగన్మోహన్ రెడ్డి ,ఈరోజు పోలీసులు గురించి హేళనగా మాట్లాడటం విడ్డూరం. ప్రతి కేసుకు నేనే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అవుతాను, అని బెదిరిస్తున్నాడు. జగన్ ప్రతి కేసుకిత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కావచ్చేమో... కానీ బాబాయిని చంపిన కేసులో మాత్రం తాను ముద్దాయి అన్న విషయాన్ని మర్చిపోతున్నాడు... తాను ముఖ్యమంత్రి అవుతానని, మళ్లీ పోలీసుల్ని వేధిస్తానని, పగటి కలలు కంటున్నాడు జగన్ ,తాను చేసిన హత్యా రాజకీయాల్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు అని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షుడు మేషక్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా కూటమి చేయూత

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి, (చైతన్యరథం): మండల కేంద్రమైన దొనకొండలో మంగళవారం మహిళలకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారి స్వశక్తి పై నిలబెట్టాలని పారిశ్రామికవేత్తలుగా వారిని తయారు చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో కూడా మహిళల స్వయం ఉపాధికి ఆర్థిక పరిపుష్టతకు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళల సాధికారికతకు ఆర్థిక పరిపుష్టికి ఎంతో కృషి చేస్తున్నాం. డ్వాక్రా సంఘాలను నెలకొల్పిన ఘనత మన తెలుగుదేశం పార్టీదేనన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలలో ఒక మనోధైర్యాన్ని నింపగలిగాం కుటుంబాన్ని పోషించుకోగలమని, మా కాళ్ళపై మేము నిలబడగలమన్న నమ్మకం మహిళలలో కలిగించగలిగా ఒక మహిళగా మహిళల బాధలు తెలుసు మహిళల బాధ్యతలు తెలుసన్నారు. మన కూటమి ప్రభుత్వంలో మహిళలకు సంపూర్ణ భద్రత ఉంటుందని మీకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి బిడ్డగా ఆడబిడ్డగా మీ అక్కగా మీ కూతురుగా నాకు నేరుగా వచ్చి చెప్పుకోవచ్చు అని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా మహిళలకు పిలుపునిచ్చారు. మన కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలబడాలని కోరారు మన ప్రభుత్వ పథకాలను మన ప్రభుత్వ మంచి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత మహిళలు అన్నారు ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపం త్రీ పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ అమలు చేస్తున్నామన్నారు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కూడా మన ప్రభుత్వం అందిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీదేవి గారు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థఅధికారులు దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మండల, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.





# స్వయం శక్తితో మహిళలు ఉపాధి పొందాలి

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నల్లమాడ ,ఓడిచెరువు, ఆమడ గూరు మండల కేంద్రాల్లో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ,రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ఆనాటి ముఖ్యమంత్రిగా అన్న నందమూరి తారకరామారావు హయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్,అడ బిడ్డలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనిస్తున్నారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, మహిళలు సొంత కాళ్లపై నిలబడడానికి ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు దొందికోట కేశవరెడ్డి రమణ సలాం ఖాన్ అబ్బాస్ ఖాన్ ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, ఎంపీటీసీ శ్రీనివాసులు సర్పంచ్ శంకర్ రెడ్డి, నిజాం, ఓబుల్ రెడ్డి , పీట్ల సుధాకర్, లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా , కంచి సురేష్, ఘంటా శ్రీనివాస్ , సుధాకర్ రెడ్డి, అంజినప్ప, బోయపల్లి శివారెడ్డి, సుధాకర్, అమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి కృష్ణమూర్తి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు కవితలు పాల్గొన్నారు.





# పది నెలల్లోనే రూ. 40కోట్లతో అభివృద్ధి పనులు

## మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం

అనంతపురం, (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ముందు తన ఇంట్లో వారికి న్యాయం చేసి.. తర్వాత ప్రజాక్షేత్రంలోకి రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని 11 డివిజన్ లో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి అధికారులతో కలసి కాలనీలో పర్యటించారు. పాతూరు లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చాలా చోట్ల ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ప్రజలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కనీసం ఒక డ్రైనేజీ కూడా తీయలేదని, తట్టెడు మట్టి ఎత్తలేదని విమర్శలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 40 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోనే చేపడతామన్నారు. 88 కోట్లతో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామన్నారు. 16 కోట్లతో డంపింగ్ క్లియరెన్స్ పనులు చేపట్టామని వివరించారు. త్వరలోనే అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఒక స్థలంలోకి ఈ డంపింగ్ తరలిస్తామని.. ఇందుకు కలెక్టర్ క్లియరెన్స్ రావాల్సిన ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తాము ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం పనిచేస్తున్నామని ఆయన వివరించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పన పై దృష్టి సారించినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మాత్రమే నగరంలో అభివృద్ధి కనిపిస్తోందన్నారు. మరోవైపు జగన్ రెడ్డి జిల్లా పర్యటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ కి మొదటి నుంచి శవరాజకీయాలు చేయడం అలవాటని..గతంలో వివేకానంద రెడ్డి హత్య విషయాన్ని ప్రస్తావించారు. మీ సొంత బాబాయిని హత్యను కూడా రాజకీయాలకు వాడుకున్నావంటూ విమర్శలు చేశారు. మీ చెల్లి న్యాయం చేయాలంటూ వస్తే ఏం చేశావని ఆయన ప్రశ్నించారు. మీ ఇంట్లో మీ తల్లి చెల్లెళ్లకు న్యాయం చేసిన తర్వాత ప్రజల్లోకి రావాలన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన క్షణికావేశంలోనే జరిగిందన్నారు. అయితే దీనిని కులాలకు పార్టీలకు ఆపాదిస్తున్నారంటూ మండిపడ్డారు. గతంలో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డిని హత్య చేసినప్పుడు ఎందుకు పరామర్శించలేదని విమర్శించారు. బలహీన వర్గాలతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఎం హెచ్ ఓ విష్ణుమూర్తి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు రూపనగుడి రవి కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, మహిళా నాయకురాలు వడ్డే భవాని, మంజుల, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, ఇమ్రాన్, తాటి మధు, వెంకటేశ్వర రెడ్డి, బెస్త అంజి, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# వైసీపీ నిర్లక్ష్యం..

# పాఠశాల భవనాలకు గ్రహణం!

## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ధ్వజం

పులివెందుల, (చైతన్యరథం): రెండవ రోజు జిల్లా పర్యటనలో భాగంగా.. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్సీ వి. రాంగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి లతో కలిసి తొండూరు మండలం మల్లెల గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల భవన సముదాయాలను జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పరిశీలించారు. అధునాతన వసతులతో నిర్మించిన నిసి గురుకుల భవనాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వసతులు ఉన్నాయని, గత ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం వల్ల భవనాలు ప్రారంభానికి నోచుకోలేక పోయాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను నిర్వహణలోకి తీసుకువస్తామని తెలిపారు. బీసీల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సరించిందని, రాష్ట్రంలో అన్ని బీసీ సంక్షేమ విద్యాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, బీసీ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం పునర్నిర్మాణానికి సాయం

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు హామీ



అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయం పునర్నిర్మాణంకి తన వంతు సహకారం అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆలయ ఇన్ ఛార్జి ఈఓ శోభ ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం పునర్నిర్మాణం కోసం దేవాదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రూ.4.50కోట్లతో అంచనాలు సిద్ధం చేశారని ఎమ్మెల్యే దృష్టికి ఈఓ తీసుకెళ్లారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పనులకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి.. నిధులను త్వరగా మంజూరు చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని దేవాదాయశాఖ మంత్రి దృష్టికి కెళ్లి.. నిధులు వచ్చే చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తమండలి సభ్యులు దాడి శ్రీనివాసులు చౌదరి, నరేంద్ర చౌదరి, జి.జే. వేణు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు గవర్నర్ రవికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**- అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉంచలేరు**
**- సుప్రీంకోర్టు కీలక తీర్పు**



న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన పలు బిల్లులకు గవర్నర్ ఆర్ఎన్ రవి అనుమతి ఇవ్వలేదు. గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు ఎప్పటికీ నిర్ణయం తీసుకోకుండా నానుస్తూ ఉంచలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గవర్నర్ ఒకసారి తిరస్కరించిన బిల్లును అసెంబ్లీ మళ్లీ ఆమోదించిన తర్వాత, రెండోసారి అదే బిల్లును రాష్ట్రపతికి పంపే అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ల నియామకం సంబంధిత బిల్లులను కూడా గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించని విషయం తెలిసిందే. బిల్లులను గవర్నర్ నిరవధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొంది.

అసెంబ్లీ ఆమోదించిన పదికి పైగా బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి అడ్డుకుంటున్నారని, నిరవధికంగా జాప్యం చేస్తున్నారని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కీలక బిల్లులు ఆమోదం పొందకపోవడంతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతోందని ఆ పిటిషన్‌లో పేర్కొంది. బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపినప్పుడు దానిని రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపడం సరికాదని న్యాయమూర్తులు జేబీ పరిడివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాలన్న గవర్నర్ చర్య చట్టవిరుద్ధం. ఏకపక్షం. గవర్నర్ బిల్లును పునఃపరిశీలనకు వెనక్కి పంపాక.. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన తర్వాత రెండోసారి ఆ బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి సిఫార్సు చేయకూడదు. అలా చేస్తే అది చట్టవిరుద్ధం అవుతుంది. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్లుగానే పరిగణించాలి. ఒకవేళ రాష్ట్రపతికి నివేదించదలిస్తే నెలరోజుల్లోపే గవర్నర్ దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రపతికి సిఫార్సు అవసరం లేదనుకుంటే 3నెలల్లోపు బిల్లులపై నిర్ణయం తీసుకోవాలి. అంతేగానీ శాశ్వతంగా వాటిని తమ వద్ద ఉంచుకోలేరని సుప్రీం ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

**చారిత్రాత్మక తీర్పు: స్టాలిన్**

రాష్ట్ర బిల్లులపై గవర్నర్ పాత్రకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. ఈ తీర్పు కేవలం తమిళనాడుకు మాత్రమే పరిమితం కాదని, ఇది అన్ని రాష్ట్రాలు సాధించిన విజయమని అన్నారు. సుప్రీంకోర్టు నుంచి తమిళనాడు ప్రభుత్వానికి లభించిన ఊరటపై స్టాలిన్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పుతో గవర్నర్ నిలిపి ఉంచిన బిల్లులన్నీ ఇప్పుడు ఆయన ఆమోదముద్ర పడి చట్టరూపం దాలుస్తాయని చెప్పారు. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ కాదనలేరని రాజ్యాంగం చెబుతోందని, అయితే ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటు, ఎడతెగని జాప్యం చేస్తూ వచ్చారని తెలిపారు. ఇది రాష్ట్రాలకున్న లెజిస్లేటివ్ హక్కులను పునరుద్ధాటించే తీర్పు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన గవర్నర్లు విపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రగతిశీల లెజిస్లేజివ్ సంస్కరణలను అడ్డుపడే సంస్కృతికి ఈ తీర్పు ఫుల్‌స్టాప్ పెట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాల మధ్య సమతుల్యతను పునరుద్ధించడంలో కీలకమైన తీర్పునిచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమిళనాడు ప్రజలకు, లీగల్ టీమ్‌కు అభినందలు తెలిపారు.

## బాలికల కిడ్నాప్, చిత్రహింసలు
# ఉత్తరాఖండ్‌లో దారుణం



ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సభ్య సమాజం తలదించుకునే సంఘటన ఒకటి చోటుచేసుకుంది. ఓ ముగ్గురు కిరాతకులు.. ఇద్దరు బాలికలపై దాడికి పాల్పడ్డారు. వారిని చిత్రహింసలకు గురి చేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరాఖండ్ రాష్ట్రంల బాగేశ్వర్ జిల్లా, ఖైబగాద్‌కు చెందిన 23 ఏళ్ల యోగేష్ గాడియ.. కాప్‌కట్‌కు లక్కీ కతాయత్, దీపక్‌లు కలిసి ఇద్దరు అమ్మాయిలను కిడ్నాప్ చేశారు. వారిని కాప్‌కట్‌లోని ఓ ఇంటి గదిలో బంధించారు. ముగ్గురు కిరాతకులు కలిసి వారిని చిత్రహింసలు పెట్టారు. విచక్షణా రహితంగా కొట్టారు. వారు ఎంత ఏడ్చినా.. కొట్టొద్దని ప్రాధేయపడినా వాళ్లు వినలేదు. అంతటితో వారి పైశాచికత్వం తగ్గలేదు. బాలికలను కొడుతూ దాన్నంతా వీడియో తీశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లింది. దీనిపై స్పందించిన పోలీసులు .. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడానికి వెళ్లారు. పోలీసులు ఎదురుపడటంతో ఆ ముగ్గురు కారులో తప్పించుకుని పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులపైకే దాడికి దిగారు. అయితే, ముగ్గురిలో యోగేష్ మాత్రమే పోలీసులకు చిక్కాడు. మిగిలిన వారు అక్కడినుంచి తప్పించుకుని పారిపోయారు. పరారీలో ఉన్న ఇద్దరికోసం కూడా పోలీసులు అన్వేషిస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోపై నెటిజన్లు స్పందిస్తున్నారు. బాలికలపై దాడికి పాల్పడిన ముగ్గురిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఆడవాళ్లు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఊరికే వదిలేయకూడదంటూ మండిపడుతున్నారు.

# టీఎంసీ ఎంపీల్లో అంతర్గత పోరు

**- ఈసీ కార్యాలయం ముందు ఎంపీల గొడవ**
**- వీడియోలు, వాట్సప్ చాట్లు షేర్ చేసిన బీజేపీ**



న్యూఢిల్లీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) లోని అంతర్గత పోరు రచ్చకెక్కింది. లీకైన వీడియోలు, వాట్సప్ చాట్లను బీజేపీ షేర్ చేయడంతో టీఎంసీ నేతల మధ్య ఘర్షణ బయటకు వచ్చింది. కమలం పార్టీ ఐటీ సెల్ ఇంచార్జి అమిత్ మాలవీయ వాటిని షేర్ చేశారు. ఎన్నికల సంఘం కేంద్రకార్యాలయం వద్ద సీనియర్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ. మరో ఎంపీ మహువా మెయిత్రీ మధ్య ఈ గొడవ జరిగినట్లు వెల్లడవుతోంది.

మాలవీయ పేర్కొన్న దాని ప్రకారం.. ఒక వినతి పత్రం సమర్పించడానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధుల బృందం ఈసీ కార్యాలయానికి వెళ్లింది. ఈసీ ఆఫీసుకు వెళ్లడానికి ముందు వినతిపత్రంపై సంతకాలు చేసేందుకు ఎంపీలు సమావేశం కావాలని పార్టీ ఆదేశాలు ఇచ్చింది. కానీ మెయిత్రీ ఆ సమావేశానికి రాకుండా నేరుగా ఈసీ వద్దకు వెళ్లారు. ఇది ఇద్దరు ఎంపీల మధ్య గొడవకు దారితీసింది. ఆ. ఘర్షణను ఆపేందుకు పోలీసులను పిలిచేవరకు వెళ్లింది. బీజేపీ షేర్ చేసిన వీడియోలో.. మెయిత్రీపై కల్యాణ్ బెనర్జీ ఆగ్రహంతో ఊగిపోతున్నట్లుగా ఉంది. ఇదంతా పబ్లిక్ ప్లేస్. కాస్త సంయమనం పాటించండి అని అక్కడున్న టీఎంసీ నేత డెరెక్ ఓబ్రిన్ సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మీడియాలో ప్రసారమవుతుందని వారించినా ఆయన వినలేదు. ఈ వ్యవహారం తర్వాత పార్లమెంట్ సభ్యులు బెనర్జీ, కీర్తి ఆజాద్ చాటింగ్ చేసుకున్నారు. ఇక మాలవీయ షేర్ చేసిన చాట్ ప్రకారం.. 'ఏఐటీసీ ఎంపీ 2024' పేరిట ఉన్న వాట్సప్ గ్రూప్లో కల్యాణ్ బెనర్జీ, కీర్తి ఆజాద్ మధ్య వాగ్వాదం నడిచింది. వారి చాటింగ్లో మెయిత్రీ ప్రస్తావన కూడా వచ్చింది. సీనియర్ ఎంపీ బెనర్జీ ప్రవర్తన కారణంగా గ్రూప్ నుంచి మెయిత్రీ ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది.

ఈ వ్యవహారంపై టీఎంసీ నేత సౌగతారాయ్ స్పందించారు. ఇలాంటివి జరిగిఉండాల్సింది కాదు. ప్రతిపార్టీ అంతర్గత గోప్యతను కాపాడుకోవాలి. ఈ గొడవ జరిగినప్పుడు నేను అక్కడ లేను. కానీ మహువా మెయిత్రీ కన్నీళ్లు పెట్టుకోవడం చూశాను. కల్యాణ్ ప్రవర్తనపై పార్టీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోందని రాయ్ వెల్లడించారు. ఈ మొత్తం ఎపిసోడ్, అది బయటక రావటంపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా కలత చెందారని, వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. దీనికి సంబందించి మీడియాలో ఎలాంటి ప్రకటనలు చేయొద్దని నేతలకు ఆదేశాలు అందాయి. ఇదిలా ఉంటే.

ఇదిలా ఉంటే. వక్స్ బిల్లుపై గతంలో జరిగిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కూడా కల్యాణ్ బెనర్జీ నిగ్రహాన్ని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆయనకు, బీజేపీ ఎంపీ అభిజిత్ గంగోపాధ్యాయకు మధ్య వాగ్వాదం జరగ్గా.. తీవ్ర ఆగ్రహానికి గురైన బెనర్జీ పక్కనే ఉన్న గాజు వాటర్ బాటిల్‌ను పగలగొట్టారు. దీంతో అతడి చేతికి గాయమైంది కూడా.

## పంజాబ్‌లో బీజేపీ నేత ఇంటివద్ద పేలుడు

**- సూత్రధారి లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడు**

జలంధర్: పంజాబ్‌లో బీజేపీ నేత మనోరంజన్ కాలియా ఇంటి వద్ద గ్రనేడ్ దాడి కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ దాడి వెనుక లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడు జీషాన్ అక్తర్‌గా హస్తం ఉందని అనుమానిస్తున్నారు. ఇతడు ముంబయిలో ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో కూడా కీలక నిందితుడు. ఇతడి కోసం ఇప్పటికే పోలీసులు గాలిస్తున్నారు. తాజా పేలుళ్ల వెనుక రాష్ట్రంలో మతకలహాలు రేపటానికి పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐఐ సహకారం కూడా ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

పంజాబ్‌లోని జలంధర్లో ఆదివారం తెల్లవారుజామున బీజేపీ నేత మనోరంజన్ కాలియా ఇంటి వద్ద గ్రనేడ్ దాడి జరిగింది. అర్ధరాత్రి దాటిన తరువాత పేలుడుకు సంబంధించిన సమాచారం మాకు అందింది. వెంటనే మేము అక్కడకు వెళ్లి దర్యాప్తు చేపట్టాం. ఫోరెన్సిక్ బృందాలను కూడా రప్పించాము. సీసీటీవీ దృశ్యాలను పోలీసులు విశ్లేషిస్తున్నారని జలంధర్ పోలీస్ కమిషనర్ ధన్‌ప్రీత్ కౌర్ పేర్కొన్నారు.

దీనిపై బీజేపీ నేత కాలియా మాట్లాడుతూ.. అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా భారీ పేలుడు వినిపించింది. నేను అక్కడ లేను. అక్కడ పేలుడు జరిగిందని నాకు సమాచారం వచ్చింది. దీంతో నా గన్‌మెన్లను పోలీస్ స్టేషన్‌కు పంపి సమాచారం ఇచ్చానని తెలిపారు. ఈ ఘటన తర్వాత కేంద్ర మంత్రి రవ్‌నీత్ బిట్టూ అక్కడకు చేరుకొని కాలియాతో మాట్లాడారు. పంజాబ్లో ఈ రకమైన గ్రనేడ్లు వాడటం అసాధారణం. పరిస్థితి చూస్తుంటే ఇక్కడ ఆటబొమ్మల దుకాణాల్లో కూడా అవి తేలిగ్గా లభిస్తున్నట్లు ఉన్నాయి. మనోరంజన్ కాలియా రాష్ట్రంలోనే అత్యంత సీనియర్ నాయకుల్లో ఒకరు. దుండగులు రిక్షాలో వచ్చి ఈ దాడి చేశారని తెలిపారు.

## చైనావి అన్యాయమైన వాణిజ్య విధానాలు

***- కేంద్రమంత్రి పీయూష్ గోయల్***



న్యూఢిల్లీ: అన్యాయమైన వాణిజ్య పద్ధతులను ఉపయోగించి చైనా ఆర్థికవృద్ధిని సాదిస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆరోపించారు. ధరల వక్రీకరణ, అస్పష్ట సబ్సిడీలు, ప్రపంచ వాణిజ్య నిబంధనలను ఉల్లంఘించే కార్మిక పద్ధతులు బీజింగ్ వృద్ధికి కారణమన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వాణిజ్యంలో చైనా ఆధిపత్యం పెరుగుతుండటంపై గోయల్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇది భారత్ వంటి ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే.. ప్రపంచం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రపంచ వాణిజ్య నిబంధనల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఇక, ఈసందర్భంగా గోయల్.. కేంద్రంలోని గత యూపీఏ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ కాలంలో భారత్–చైనాల మధ్య వాణిజ్య లోటు సాధారణంగా ఉందన్నారు. అయితే, యూపీఏ హయాంలో అది 25 రెట్లు పెరిగిందని ఆరోపించారు. బీజింగ్ లోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆది మమ్మల్ని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ ఒప్పందం తర్వాత భారత్‌లోకి వచ్చిన అనేక డ్రాగన్ ఉత్పత్తులపై సుంకాలు గణనీయంగా తగ్గాయి. ఇది మన స్థానిక ఉత్పాదక రంగాలపై తీవ్ర ప్రభావం చూపించింది. మనం పూర్తిగా చైనాపై ఆధారపడేలా చేసిందని గోయల్ పేర్కొన్నారు.

## ఒప్పుకుంటే సరేసరి..

# లేదంటే బాంబుదాడులే

**- ఇరాన్ అణుఒప్పందంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**





ఇరాన్‌తో అణు ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్‌తో శనివారం ఉన్నతస్థాయి చర్చలు జరగనున్నట్టు చెబుతూ.. ఇవి విఫలమైతే టెహ్రాన్‌పై బాంబుదాడులు తప్పవని హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. 'ఇరాన్తో శనివారం ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది. అణు ఒప్పందంపై నేరుగా వారితోనే చర్చిస్తున్నాం. బహుశా ఒప్పందం జరగవచ్చు. అది చాలా గొప్పది. ఒకవేళ దౌత్యపరమైన ఒప్పందాన్ని నిరాకరిస్తే.. వారు పెద్ద ప్రమాదంలో పడతారు. అక్కడ పెద్దఎత్తున బాంబు దాడులు జరుగుతాయి. వారి వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ ప్రకటనకు విరుద్ధంగా ఇరాన్ స్పందించింది. అమెరికాతో ఉన్నతస్థాయి చర్చలున్నాయని చెబుతూనే.. అవి పరోక్షంగానేనని స్పష్టం చేసింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఈమేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. అమెరికాతో పరోక్ష ఉన్నతస్థాయి చర్చలు శనివారం ఒమన్‌లో జరగనున్నట్లు తెలిపారు.

ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నో ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తంచేశారు. అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలు జరిపేందుకే ప్రాధాన్యమిస్తానని, ఎందుకంటే తాను ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదని పేర్కొన్నారు.

ట్రంప్ ప్రత్యక్ష చర్చలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తిరస్కరించారు. పరోక్ష మార్గంలో చర్చలు జరిపేందుకు సిద్ధమన్నారు. దీనిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అణుఒప్పందపై టెహ్రాన్ డీల్‌కు నిరాకరిస్తే.. బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. ఆ దేశం మునుపెన్నడూ ఎరుగనిరీతిలో ఇవి జరుగుతాయన్నారు. ఈ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ తీవ్రంగా ఖండించారు. అగ్రరాజ్యం దాడులకు తెగబడితే ఎదురుదాడులు చేసేందుకు వెనకాడమని స్పష్టం చేశారు.

# ఉన్నఫళంగా వెళ్లండి.. లేదంటే!?

**- అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం**



అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ యంత్రాంగం.. స్వయంగా దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తోంది. తక్షణమే దేశం వీడాలని, లేదంటే చర్యలు తప్పవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ నుంచి ఆదేశాలు వెలువడుతున్నట్టు సమాచారం. ఆదేశాలు వచ్చిన తర్వాత దేశాన్ని వీడకుంటే రోజుకు రూ.86వేల జరిమానా విధించనున్నారట. జరిమానా చెల్లించకుంటే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది.

ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తున్న హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం.. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్ ద్వారా నమోదు చేసుకొని వెళ్లిపోవాలని సూచిస్తోంది. స్వీయ బహిష్కరణ సురక్షితమని, లేదంటే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డీహెచ్‌ఎస్ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లిన్ మీడియాతో పేర్కొన్నారు. తుది ఆదేశాలు అందుకున్న తర్వాత కూడా దేశం వీడిపోకుంటే భారీ జరిమానా తప్పదన్నారు.

***రోజుకు 998 డాలర్లు..***

సెల్ఫ్ డిపోర్టేషన్‌కు సంబంధించి హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం మార్చి 31న సోషల్ మీడియాలో కీలక సమాచారాన్ని వెల్లడించింది. తమ తనిఖీల్లో పట్టుబడితే క్రమబద్ధీకరణకు ఎటువంటి అవకాశం ఉండదని, అప్పటివరకు సంపాదించుకున్న డబ్బును కూడా నష్టపోవాల్సి వస్తుందని తెలిపింది. బహిష్కరణ ఆదేశాలు అందుకున్న తర్వాత వెళ్లిపోని వారు రోజుకు 998 డాలర్ల జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సెల్ఫ్ డిపోర్ట్ యాప్‌లో నమోదు చేసుకున్న తర్వాత దేశాన్ని వీడకుంటే వెయ్యినుంచి ఐదు వేల డాలర్ల జరిమానా ఉంటుందని తెలిపింది. భవిష్యత్తులో అమెరికాకు తిరిగి వచ్చే అవకాశాన్ని కోల్పోతారని, జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

***ఆ చట్టం ప్రకారం..***

డొనాల్డ్ ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఈ జరిమానాలకు సంబంధించి 1996లో తీసుకువచ్చిన చట్టాన్ని తొలిసారి అమలు చేశారు. తొమ్మిదిమంది అక్రమ వలసదారులకు భారీ జరిమానా విధించినప్పటికీ.. అందులో కొందరిపై ఉపసంహరించుకున్నారు. ట్రంప్ తర్వాత అధికారం చేపట్టిన బైడెన్, జరిమానాలు విధించడాన్ని నిలిపివేశారు. ఈ తరహా ఫైన్లను కోర్టులో సవాలు చేసే అవకాశం ఉన్నప్పటికీ పెద్దగా ప్రయోజనం లేదని నిపుణుల అంచనా. అయితే, ఈ చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం కాదని, కేవలం భయాన్ని కలిగించడమేనని బైడెన్ హయాంలో పనిచేసిన ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు.

# బంగ్లాకు వస్తా.. న్యాయం చేస్తా

**ఆవామీ లీగ్ శ్రేణులకు హసీనా హామీ**

మళ్లీ దేశానికి తిరిగి వెళ్తానని బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా ఆవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరిగిన సంభాషణ సందర్భంగా హసీనా హామీ ఇచ్చారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ తీవ్ర విమర్శలు చేశారు. "ఏదో ఒక కారణం వల్లే ఆ దేవుడు నన్ను ఇంకా బతికించాడు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నవారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉంచండి. నేను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాను" అని షేక్ హసీనా భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా మహమ్మద్ యూనస్‌పై మండిపడ్డారు. "యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదు. అధిక వడ్డీకి రుణాలిచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితం గడిపి వచ్చారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేకపోయాం. అతడికి దేశం ఎంతో సహాయం చేసింది" అని అన్నారు.

**బంగ్లాలో ఎన్నో నేరాలు..**

"యూనస్‌వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అతడికి అధికారంపై వ్యామోహం మాత్రమే ఉంది. వారి సారథ్యంలో బంగ్లా ప్రస్తుతం ఉగ్రవాద దేశంగా మారింది. మన నాయకులు, కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. పోలీసులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కళాకారులు ఇలా ఎంతోమందిని లక్ష్యంగా చేసుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయి. కానీ, మీడియాకు చెందిన వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదు" అని తాత్కాలిక ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు..

**వారికి శిక్ష తప్పదు..**

తన తండ్రి, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబర్ రెహమాన్ సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైన సంఘటనలను షేక్ హసీనా గుర్తుచేసుకున్నారు. "ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంతవారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలు చేస్తా" అని హసీనా ప్రతినబూనారు.

# తగ్గితే తప్పులేదేమో!

**చైనా టారిఫ్‌లపై ట్రంప్‌నకు మస్క్ సూచన**



అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదిరిపోతోంది. ఈక్రమంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ' (డోజ్) సారథి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చైనా టారిఫ్‌లపై వెనక్కి తగ్గాలని అధ్యక్షుడు ట్రంప్‌నకు సూచించినట్టు పలు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వచ్చాయి. ట్రంప్‌తో మస్క్ నేరుగా చర్చలు జరిపారు. ఈసందర్భంగా చైనాపై టారిఫ్ విషయంలో పునఃపరిశీలించాలని మస్క్ సూచించారు. అయితే, అవి విఫలమైనట్లు తెలుస్తోంది అని కథనాలు వచ్చాయి. అయితే, దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఇదిలాఉండగా.. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లపై మస్క్ ఇప్పటివరకు తన అభిప్రాయాన్ని పంచుకోలేదు. అయితే, ఇటీవల ఆయన ఎక్స్ వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. ఆ వీడియోలో ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రిస్మాన్ అంతర్జాతీయ వాణిజ్య సహకారం కారణంగా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. దీంతో ప్రపంచ వాణిజ్య సహకారానికి సుంకాలు చెడ్డవనేది మస్క్ అభిప్రాయంగా కన్పిస్తోంది.

ఇక, పరస్పర సుంకాల నేపథ్యంలో చైనా దిగుమతులపై అమెరికా 34 శాతం సుంకం విధించింది. దీనికి డ్రాగన్ సైతం దీటుగా స్పందించింది. రెండువిధాలా వాడుకునేందుకు అవకాశం ఉన్న వస్తువులను అమెరికాకు చెందిన 16 సంస్థలకు ఎగుమతి చేయడంపై నిషేధం విధించాలని నిర్ణయించింది. అమెరికాలోని రక్షణ, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ల పరిశ్రమలను దెబ్బతీసే రీతిలో కొన్ని రకాల అరుదైన ఖనిజాల ఎగుమతులపై నియంత్రణలు ప్రకటించింది. దీంతోపాటు ప్రతీకార సుంకాలపై ప్రపంచ వాణిజ్య సంస్థ' (డబ్ల్యూటీవో)లో వ్యాజ్యం దాఖలు చేసింది. బీజింగ్ తీరును ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ఏప్రిల్ 8లోగా డ్రాగన్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచించారు. లేదంటే ఏప్రిల్ 9నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. దీంతో చర్చలు కూడా నిలిచిపోతాయని తేల్చి చెప్పేశారు. ఈ సందర్భంగా తాను హెచ్చరించినప్పటికీ... అదనపు సుంకాలతో అమెరికాపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తే వెంటనే మరిన్ని టారిఫ్‌లు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# కిమ్ సైన్యం చొరబాటు

**-హెచ్చరిక కాల్పులు జరిపామన్న ద.కొరియా**



ఉత్తర కొరియా సైన్యంపై హెచ్చరికల కాల్పులు జరిపినట్టు దక్షిణ కొరియా వెల్లడించింది. సరిహద్దులోని తూర్పు భాగంలో కిమ్ సైన్యం ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించింది. ఈ క్రమంలో హెచ్చరికలు చేయడంతోపాటు వార్నింగ్ షాట్లు ఇచ్చామని.. దాంతో 10మంది కిమ్ సైనికులు తిరిగి వారి భూభాగంలోకి వెళ్లిపోయారని తెలిపింది. ఉ.కొరియా కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న సైనికరహిత ప్రాంతంలో ఉల్లంఘనలు తరచూ వెలుగుచూస్తూనే ఉన్నాయి. గత జూన్‌లోనూ కిమ్ సైన్యం సరిహద్దు ఉల్లంఘనకు పాల్పడింది. అయితే, శత్రుసైన్యం ఉద్దేశపూర్వకంగా చొరబడలేదని దక్షిణ కొరియా అధికారులు ధ్రువీకరించడంతో ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ఇక తాజా చొరబాటు వెనుక ఉద్దేశంపై మాత్రం స్పష్టత రాలేదు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సాయం చేస్తున్న ఉత్తర కొరియా.. అటు అణ్వాయుధ ప్రయోగాలను ముమ్మరంగా కొనసాగిస్తూనే ఉంది. అణు నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించాలని అమెరికా, దక్షిణ కొరియాలు పిలుపునిస్తున్నప్పటికీ కిమ్ మాత్రం వాటిని పెడచెవిన పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ తనకు మిత్రుడని, దౌత్యసంబంధాలు మెరుగుపరిచేందుకు ఆయనతో భేటీ కావడానికి సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ ఉ.కొరియా నుంచి ఎటువంటి స్పందన లేదు.

# చెన్నైకి వరుసగా నాలుగో ఓటమి

## -18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం

చండీగఢ్: ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఆ జట్టు ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్ తో మంగళవారం మల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. డెవాన్ కాన్వే స్లో బ్యాటింగ్‌తో పాటు కీలక సమయంలో మహేంద్ర సింగ్ ధోనీ(12 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 27) ఔటవ్వడం చెన్నై సూపర్ కింగ్స్ విజయవకాశాలను దెబ్బతీసింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) సెంచరీతో చెలరేగగా.. శశాంక్ సింగ్(36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. మార్కో జాన్సెన్(19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. సీఎస్‌కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్(2/45), రవిచంద్రన్ అశ్విన్(2/48) రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ చౌదరి, నూర్ అహ్మద్ తలో వికెట్ తీసారు.

అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాన్ కాన్వే(49 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శివమ్ దూబే(27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42), రచిన్ రవీంద్ర(23 బంతుల్లో 6 ఫోర్లతో 36) కీలక ఇన్నింగ్స్ ఆడారు. పంజాబ్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్(2/40) రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ మ్యాక్స్‌వెల్, యశ్ ఠాకూర్ తలో వికెట్ తీసారు.

భారీ లక్ష్యఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ తమ ఇన్నింగ్స్‌ను మెల్లగా ప్రారంభించింది. రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వే ఆచితూచి ఆడటంతో పవర్ ప్లేలో సీఎస్‌కే వికెట్ నష్టపోకుండా 59 పరుగులే చేసింది. ఆ వెంటనే రంగంలోకి దిగిన మ్యాక్స్‌వెల్.. రచిన్ రవీంద్ర(36)ను స్టంపౌట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన రుతురాజ్ గైక్వాడ్(1)ను లాకీ ఫెర్గూసన్ క్యాచ్ ఔట్ చేశాడు. ఈ పరిస్థితుల్లో శివమ్ దూబే, డెవాన్ కాన్వే ఇన్నింగ్స్‌ను నడిపించారు.

ఈ ఇద్దరూ భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో సీఎస్‌కే స్కోర్ బోర్డు పరుగెత్తింది. అయితే దూకుడుగా ఆడుతున్న శివమ్ దూబేను ఫెర్గూసన్ క్లీన్ బౌల్డ్ చేసి మూడో వికెట్‌కు నమోదైన 83 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. క్రీజులోకి ధోనీ రాగా.. భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడిన డెవాన్ కాన్వే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.





ధోనీ మూడు సిక్సర్లతో ఆశలు రేకెత్తించినా.. పంజాబ్ బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చివరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 28 పరుగులు అవసరమవ్వగా.. తొలి బంతికే ధోనీ వెనుదిరిగాడు. దాంతో పంజాబ్ విజయం లాంఛనమైంది. జడేజా భారీ సిక్సర్ కొట్టినా ఫలితం లేకపోయింది. సీఎస్‌కే బ్యాటింగ్ దూకుడుగా లేకపోవడం ఆ జట్టు పతనాన్ని శాసించింది. డెవాన్ కాన్వే కాస్త దూకుడుగా ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది.





# లక్నోదే లక్!

**భారీ ఛేదనలో కోల్‌కతా పరాజయం**

కోల్‌కతా: ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మరో విజయాన్ని నమోదు చేసింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో గెలుపొందింది. కేకేఆర్ విజయం కోసం రింకూ సింగ్(15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 నాటౌట్) పోరాడినా ఫలితం దక్కలేదు. ఆండ్రీ రస్సెల్(7) వైఫల్యం కేకేఆర్ విజయవకాశాలను దెబ్బతీసింది.

239 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రాఠీ, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.

అంతకుముందు లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు.

**అదిరిపోయే ఆరంభం..**

భారీ లక్ష్య ఛేదనలో కేకేఆర్ తమ ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ప్రారంభించింది. ఓపెనర్లు క్వింటన్ డికాక్, సునీల్ నరైన్ భారీ సిక్సర్లతో దూకుడుగా ఆడారు. కానీ డికాక్(15)ను ఆకాశ్‌దీప్ వికెట్ల ముందు బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు. తరువాత క్రీజులోకి వచ్చిన రహానేతో కలిసి నరైన్ చెలరేగాడు. రహానే సైతం బౌండరీలు బాదడంతో పవర్ ప్లేలో కేకేఆర్ వికెట్ నష్టానికి 90 పరుగులు చేసింది. ఆ వెంటనే రిషభ్ పంత్.. దిగ్వేష్ రాఠీని బౌలింగ్ తీసుకొచ్చి ఫలితం రాబట్టాడు. దూకుడుగా ఆడుతున్న నరైన్‌ను రాఠీ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 54 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

**కేకేఆర్ కొంపముంచిన మిడిలార్డర్..**

వెంకటేశ్ అయ్యర్‌తో కలిసి రహానే ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ కూడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగెత్తించారు. ఈ క్రమంలో రహానే 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 71 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని లార్డ్ శార్దూల్ ఠాకూర్ విడదీసాడు. రహానేను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రమణ్‌దీప్ సింగ్(1)ను రవి బిష్ణోయ్ ఔట్ చేయగా.. అంగ్‌క్రిష్ రఘు వంశీ(5)ని ఆవేశ్ ఖాన్ పెవిలియన్ చేర్చాడు.

ఆ మరుసటి ఓవర్‌లోనే హాఫ్ సెంచరీకి చేరువైన వెంకటేశ్ అయ్యర్‌ను ఆకాశ్ దీప్ పెవిలియన్ చేర్చి కేకేఆర్‌ను దెబ్బతీసాడు. జట్టును ఆదుకుంటాడని భావించిన ఆండ్రూ రస్సెల్(7) ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. భారీ సిక్సర్‌తో జోరు కనబర్చిన రస్సెల్.. శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.

**రింకూ సింగ్ ఒంటరి పోరాటం..**

రస్సెల్ ఔటయిన తరువాత హర్షిత్ రాణాతో కలిసి రింకూ సింగ్ చెలరేగాడు. 19వ ఓవర్‌లో ఒక సిక్స్, రెండు ఫోర్లతో రింకూ సింగ్ 14 పరుగులు పిండుకున్నాడు. మరో ఎండ్‌లో హిట్టర్ లేకపోవడంతో రింకూ మూడు సింగిల్స్ వదిలేసాడు. ఆఖరి ఓవర్‌లో కేకేఆర్ విజయానికి 24 పరుగులు అవసరమవ్వగా.. హర్షిత్ రాణా.. తొలి మూడు బంతులాడి 5 పరుగులే చేశాడు. చివరి మూడు బంతుల్లో రింకూ 4, 4, 6 బాదాడు. ఈ ఓవర్‌లో రింకూ సింగ్ తొలి బంతి నుంచి స్ట్రైక్ తీసుకున్నా.. కేకేఆర్ విజయం సాధించేదేమో. ఆండ్రీ రస్సెల్ కాసేపు ఆడినా ఫలితం మరోలా ఉండేది.



**మిచెల్ మార్ష్ విధ్వంసం..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. చక్కటి బంతులను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

**పూరన్ ఊచకోత..**

అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్సులు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లు కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.



## లెనిన్‌గా అఖిల్

'ఏజెంట్' భారీ డిజాస్టర్ తరువాత అఖిల్ అక్కినేని నుంచి తరువాతి ప్రాజెక్టు -లెనిన్. కొంత గ్యాప్ తరువాత అఖిల్ సాలిడ్ ప్రిపరేషన్‌తో వస్తున్నట్టే ఉంది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ టైటిల్ గ్లింప్స్‌ను అఖిల్ బర్త్‌డే సందర్భంగా తాజాగా రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'లెనిన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోలో అఖిల్ రఫ్ లుక్‌తో ఊరమాస్ ఎంట్రీ ఇస్తున్నాడు. రాయలసీమ నేపథ్యంలో సాగే ప్రేమ కథకు యాక్షన్ జోడించి 'లెనిన్' మూవీగా రూపొందిస్తున్నారు. ఈ గ్లింప్స్‌లో అఖిల్ చెబుతున్న పవర్‌ఫుల్ డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్. రూరల్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## బ్లో అప్

రుక్సార్ ధిల్లాన్



## ..వైజయంతి
# సెన్సార్ పూర్తి



మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'తో హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ మరోసారి మాస్ అవతారంలో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యాడు. సినిమాకు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, టీజర్స్ సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ చేశాయి. ఏప్రిల్ 18న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతున్న సినిమా తాజాగా సెన్సార్ ఫార్మాలిటీ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. తల్లి కొడుకుల మధ్య బాండింగ్ ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని చిత్రవర్గాలు చెబుతున్నాయి. యాక్షన్ సీక్వెన్స్‌లు మాస్ ఆడియెన్స్‌కు పిచ్చెక్కిస్తాయని చెప్తున్నారు. అలాగే క్లైమాక్స్ సీక్వెన్స్ సర్‌ప్రైజ్ అన్నది చిత్ర యూనిట్ మాట.

సినిమా రన్‌టైమ్‌ను 2 గంటల 24 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలో సోహైల్ ఖాన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాకు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం. సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయనుందో చూద్దాం!

## ఇంటర్వెల్ బ్యాంగ్..
# వేరే లెవెలే



నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన గత నాలుగు సినిమాలూ సెన్సేషనల్ హిట్స్ అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల తర్వాత ఇపుడు వస్తున్న మరో అవైటెడ్ భారీ ప్రాజెక్టే "అఖండ 2" తాండవం. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న సాలిడ్ సీక్వెల్‌పై పాన్ ఇండియా లెవెల్ హైప్ నెలకొంది. దీనికి తగ్గట్టుగానే మేకర్స్ భారీ లెవెల్లో పార్ట్-2కి ఖర్చు కూడా చేస్తున్నారు. శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న చిత్రంపై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. ప్రస్తుతమైతే మేకర్స్ మ్యాడ్ ఇంటర్వెల్ బ్యాంగ్‌ని కంప్లీట్ చేస్తున్నారట. లాస్ట్ సినిమాలో ఇంటర్వెల్ బ్యాంగ్ తర్వాత నుంచి సినిమా ఎలా లేచిందో అందరికీ తెలిసిందే. దానికి ఎన్నో రెట్లు పవర్ఫుల్‌గా ఉండేలా అఖండ-2లో ఇంటర్వెల్ బ్యాంగ్‌ని బోయపాటి తన మార్క్ మాస్ సీన్స్‌తో తెరకెక్కిస్తున్నారట. అలాగే ఈ సీన్ కూడా డివోషనల్ టచ్‌లోనే ఉంటుందని తెలుస్తుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం సమకూరుస్తుంటే.. 14 రీల్స్ సంస్థ నిర్మిస్తోంది. సెప్టెంబర్ 25న సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.

# ఓదెల-2.. హైటెన్షన్ ట్రైలర్



టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ సీక్వెల్ చిత్రాల్లో 'ఓదెల 2' ఒకటి. దర్శకుడు సంపత్ నంది నిర్మాణంలో అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న హార్రర్ థ్రిల్లర్‌లో మిల్కీ బ్యూటీ తమన్నా లీడ్‌రోల్ చేస్తోంది. నాగసాధువుగా, పవర్ ఫుల్ శివశక్తి పాత్రలో ఆమె పర్ఫార్మెన్స్ సినిమాకు హైలైట్ కానుందని చిత్ర యూనిట్ చెబుతోంది. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

పూర్తి హార్రర్, థ్రిల్లింగ్ విజువల్స్‌తో ట్రైలర్ కట్ ఆద్యంతం ఆక ట్టుకుంది. కొన్ని హై వోల్టేజ్ షాట్స్ ప్రేక్ష కులను స్టన్ చేస్తున్నాయి. హార్రర్‌తోపాటు థ్రిల్లింగ్ అంశాలు.. డివోషనల్ కంటెంట్ సినిమాకు మేజర్ అసెట్‌గా ఉండబోతున్నట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక యాక్షన్‌కు ఏమాత్రం కొదువ లేదని.. గ్రాఫిక్స్ వర్క్ కూడా నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతుందని ఈట్రైలర్ చెబుతోంది. హెబ్బా పటేల్, వశిష్ట సింహా, మురళీ శర్మ తది తరులు సినిమాలో ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమాకు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా సంపత్ నంది, డి.మధు చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఏప్రిల్ 17న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా మూవీగా గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు.

## ఇద్దరి కోసం..
# స్క్రిప్ట్ వర్క్‌లో..



టాలీవుడ్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఇప్పటికే పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాన్ని ప్రారంభించాడు. అయితే, ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు తిరిగి స్టార్ట్ అవుతుందనే విషయంపై క్లారిటీ లేదు. దీంతో హరీష్ శంకర్ ప్రస్తుతం తన నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం రెడీ అవుతున్నాడట. దీనికోసం ఆయన స్క్రిప్టు వర్క్ ప్రారంభించాడని తెలుస్తోంది. అయితే, హరీష్ శంకర్ ఉస్తాద్ రామ్ పోతినేనితో పాటు నందమూరి బాలకృష్ణతోనూ ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడట. దీనిలో తొలుత రామ్ పోతినేనితో హరీష్ శంకర్ ఓ సినిమా స్టార్ట్ చేయబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ స్క్రిప్టు వర్క్స్‌కు సంబంధించి హరీష్ శంకర్ కుర్చీలో కథను రెడీ చేస్తున్నారట. మరి హరీష్ శంకర్ ఈ రెండు స్క్రిప్టులను ఎప్పుడెప్పుడు ఫినిష్ చేస్తాడా..? ఈ సినిమాలను ఎప్పుడెప్పుడు స్టార్ట్ చేస్తాడా? అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు.

# కొంచెం ఓపికపట్టండి..



ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్'. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ రిలీజ్ గురించి ఓ ఫ్యాన్.. సోషల్ మీడియా వేదికగా దర్శకుడిని స్పష్టత కోరాడు. "కావాల్సినంత సమయం తీసుకోండి. అవుట్‌పుట్‌పై మీరెప్పుడు సంతృప్తిగా ఉంటే అప్పుడు 'రాజాసాబ్'ను రిలీజ్ చేయండి. కానీ, నవంబరులో వస్తుందా? వచ్చే ఏడాదా? ఇంకెప్పుడైనా? అన్నది మీడియా ద్వారా అధికారిక సమాచారం ఇవ్వండి. అభిమానులు ఇబ్బంది పెట్టరు" అని పేర్కొన్నాడు. దీనిపై మారుతి స్పందిస్తూ.. "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ (నిర్మాణ సంస్థ) మీకు ఆ సమాచారం ఇస్తుంది. సీజీ వర్క్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నిర్మాతలు విడుదల తేదీ ప్రకటిస్తారు. ఈ ప్రాసెస్‌లో ఎన్నో అంశాలు ఇన్వాల్వ్ అయిఉంటాయి. ఇది ఒక్కరు చేసే పని కాదు. అందుకే సమయం పడుతుంది. కాస్త ఓపిక పట్టండి. మీ అంచనాలు అందుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు" అని చెప్పారు. "కొంచెం టాకీ పార్ట్, కొన్ని పాటల చిత్రీకరణ మిగిలి ఉంది. మన సినిమా కోసం పలు సీజీఐ స్టూడియోలు పని చేస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన కొన్ని స్టూడియో అవుట్‌పుట్ బాగుంది. ఇతర స్టూడియోల వర్క్ కూడా అలానే ఉంటుందని ఆశిస్తున్నా. సాంగ్స్ షూటింగ్స్ పూర్తికాగానే లిరికల్ వీడియోలు రిలీజ్ చేస్తాం. మా హార్డ్ వర్క్ మీకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.

## జాట్ నుంచి థీమ్ సాంగ్

బాలీవుడ్ నటుడు సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని 'జాట్' తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. మైత్రీ మూవీస్ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ దీన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సయామీ ఖేర్, రెజీనా కథానాయికలు. రణదీప్ హుడా, వినీత్ కుమార్‌సింగ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా 'థీమ్ సాంగ్'ను విడుదల చేశారు.

